



# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక | PEN POWER TELUGU DAILY | ప్రశ్నించడం మన హక్కు






సంపుటి : 11 సంచిక :79 పేజీలు : 12 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : విశాఖపట్నం ఆదివారం 24 నవంబర్ 2024 వెల : 5/-రూ॥

VOLUME :11 ISSUE :79 PAGES : 12 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : VISAKHAPATNAM SUN 24 NOVEMBER 2024 PRICE : 5/- RS

*Simultaneously Published form Visakhapatnam, Kakinada, Ongole Circulated by Srikakulam,Vizianagaram, Eluru,Vijayawada,Guntur, Prakasam,Nelloru,Chittur,YSR Kadapa, Kurnool, Anantapur*









# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక PEN POWER TELUGU DAILY ప్రశ్నించడం మన హక్కు








సంపుటి : 11 సంచిక :79 పేజీలు : 12 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : విశాఖపట్నం ఆదివారం 24 నవంబర్ 2024 వెల : 5/-రూ॥

VOLUME :11 ISSUE :79 PAGES : 12 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : VISAKHAPATNAM SUN 24 NOVEMBER 2024 PRICE : 5/- RS

*Simultaneously Published form Visakhapatnam, Kakinada, Ongole Circulated by Srikakulam, Vizianagaram, Eluru, Vijayawada, Guntur, Prakasam, Nelloru, Chittur, YSR Kadapa, Kurnool, Anantapur*


## అనంతపురం జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం...

# ఏడుగురి మృతి

- ఆటోను ఢీకొన్న ఆర్టీసీ బస్సు
- ఇద్దరు ఘటన స్థలంలోనే దుర్మరణం
- మరో ఐదుగురు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి
- మృతులంతా ఒకే గ్రామానికి చెందినవారు



పెన్ పవర్ డెస్క్:ఆంధ్రప్రదేశ్‌లోని అనంతపురం జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. పొలం పనులు ముగించుకుని ఇంటికి వెళ్తోన్న కూలీల ఆటోను బస్సు ఢీకొట్టింది. ఈ ఘటనలో ఏడుగురు కూలీలు మృతి చెందారు. మరో ఆరుగురు తీవ్రంగా గాయపడగా అందులో నలుగురి పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. శనివారం (నవంబర్ 23) రాత్రి తలగాసిపల్లి క్రాస్ రోడ్ వద్ద ఈ ప్రమాదం జరిగింది. గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. హుటాహుటిన ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు సహాయక చర్యలు చేపట్టారు. క్షతగాత్రులను చికిత్స నిమిత్తం సమీప ఆసుపత్రులకు తరలించారు. మృతదేహాలను పోస్ట్ మార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకుని పోలీసులు దర్యాప్తు చేపట్టారు. ఈ ఘోర ప్రమాదంపై ఏపీ ప్రభుత్వం స్పందించింది. మృతుల కుటుంబాలకు రూ.5 లక్షల చొప్పున ఎక్స్ గ్రేషియా ప్రకటించింది. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని అధికారులను ఆదేశించింది ప్రభుత్వం. ఈ ఘటనలో మృతి చెందిన వారి వివరాలు తెలియాల్సి ఉంది.

## అనంతపురం జిల్లా రోడ్డు ప్రమాదంపై సీఎం చంద్రబాబు దిగ్భ్రాంతి

- ఆటోను ఢీకొన్న ఆర్టీసీ బస్సు
- ఏడుగురి దుర్మరణం
- రూ.5 లక్షల చొప్పున నష్టపరిహారం ప్రకటించిన సీఎం చంద్రబాబు



పెన్ పవర్ డెస్క్:అనంతపురం జిల్లాలో జరిగిన రోడ్డు ప్రమాదంపై సీఎం చంద్రబాబు నాయుడు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. గార్లదిన్నె మండలం కలగాసుపల్లె వద్ద ఆటోను ఆర్టీసీ బస్సు ఢీకొన్న ఘటనలో ఏడుగురు మృత్యువాత పడటంపై తీవ్ర విచారం వ్యక్తం చేశారు. పొట్టకూటి కోసం

వివరాలు 11లో..



## మహారాష్ట్ర ఎన్నికల్లో బీజేపీ కూటమిదే హవా

- 48 అసెంబ్లీ స్థానాలకు ఉప ఎన్నికలు...
- అసోం, బీహార్, ఛత్తీస్‌గఢ్, గుజరాత్, ఉత్తరాఖండ్‌లో అన్ని సీట్లు బీజేపీ కూటమివే
- రాజస్థాన్, యూపీ, మధ్యప్రదేశ్‌లలో మెజార్టీ సీట్లలో బీజేపీ కూటమి గెలుపు
- కర్ణాటక, బెంగాల్, పంజాబ్‌లలో ఒక్క సీటూ గెలుచుకోని బీజేపీ
- రెండు లోక్ సభ స్థానాల్లో ఒకచోట కాంగ్రెస్, మరోచోట బీజేపీ గెలుపు

పెన్ పవర్ డెస్క్:మహారాష్ట్ర, జార్ఖండ్ అసెంబ్లీ ఎన్నికలతో పాటు 15 రాష్ట్రాల్లో 48 అసెంబ్లీ స్థానాలకు, 2 లోక్ సభ స్థానాలకు ఉప ఎన్నికలు జరిగాయి. మహారాష్ట్రలో బీజేపీ ఆధ్వర్యంలోని మహాయుతి, జార్ఖండ్‌లో జేఎంఎం-కాంగ్రెస్ కూటమి విజయం సాధించింది. ఉప ఎన్నికలు జరిగిన 48 అసెంబ్లీ స్థానాల్లో మెజార్టీ సీట్లు ఎన్డీయే గెలుచుకుంది.అసోంలో ఐదు అసెంబ్లీ స్థానాలకు ఉప ఎన్నికలు జరగగా... ఐదింట ఎన్డీయే కూటమి విజయం సాధించింది. బీహార్‌లో నాలుగు చోట్ల ఉప ఎన్నికలు జరగగా... ఎన్డీయే కూటమే గెలుపొందింది. బీజేపీ రెండు చోట్ల, కూటమి పార్టీలైన హిందుస్థానీ అవామీ మోర్చా, జేడీయూ ఒక్కోచోట విజయం సాధించాయి. ఛత్తీస్‌గఢ్, గుజరాత్, ఉత్తరాఖండ్ రాష్ట్రాల్లో ఒక్కోచోట ఉప ఎన్నిక జరగగా...

వివరాలు 11లో..

## వైసీపీకి మరో భారీ షాక్...

## పార్టీకి, ఎమ్మెల్సీ పదవికి వెంకటరమణ రాజీనామా



- వైసీపీకి షాకిచ్చిన ఎమ్మెల్సీ వెంకటరమణ
- రాజీనామా లేఖను మండలి ఛైర్మన్ కు పంపిన వెంకటరమణ
- ఇప్పటికే వైసీపీకి రాజీనామా చేసిన పలువురు నేతలు

పెన్ పవర్ డెస్క్: వైసీపీకి మరో భారీ షాక్ తగిలింది. ఆ పార్టీకి ఎమ్మెల్సీ జయమంగళ వెంకటరమణ రాజీనామా చేశారు. ఎమ్మెల్సీ పదవికి కూడా ఆయన రాజీనామా చేశారు. తన రాజీనామా లేఖను శాసనమండలి ఛైర్మన్ కు

వివరాలు 11లో..

## బంగాళాఖాతంలో అల్పపీడనం... ఏపీలో మళ్లీ వర్షాలు

- ఆగ్నేయ బంగాళాఖాతంలో అల్పపీడనం
- ఈ నెల 25 నాటికి వాయుగుండంగా మారే అవకాశం
- ఏపీలో మూడ్రోజుల పాటు భారీ వర్షాలు



పెన్ పవర్ డెస్క్:ఇటీవల ఏపీలో భారీ వర్షాలు కురవడం తెలిసిందే. తాజాగా రాష్ట్రానికి మరోసారి వర్ష సూచన వెలువడింది. తూర్పు హిందూ మహాసముద్రాన్ని ఆనుకుని ఆగ్నేయ బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడింది. ఇది పశ్చిమ వాయవ్య

వివరాలు 11లో..

# నా గెలుపు మీ విజయమే



- వయనాడ్ లో 4 లక్షలకు పైగా మెజార్టీతో గెలుపొందిన ప్రియాంక
- వయనాడ్ ప్రజలకు ధన్యవాదాలు తెలిపిన ప్రియాంక
- పార్లమెంట్ లో వయనాడ్ గొంతుకనవుతానని వ్యాఖ్య

పెన్ పవర్ డెస్క్:కాంగ్రెస్ అగ్ర నాయకురాలు ప్రియాంకాగాంధీ తన తొలి ఎన్నికల సమరంలోనే ఘన విజయాన్ని అందుకున్నారు. వయనాడ్ లోక్ సభ ఉపఎన్నికలో 4,08,036 ఓట్ల మెజార్టీతో ఆమె అద్భుత విజయాన్ని సాధించారు. తన విజయంపై ప్రియాంక స్పందిస్తూ... వయనాడ్ ప్రజలకు ధన్యవాదాలు తెలియజేశారు. మీరు నాపై ఉంచిన నమ్మకానికి ఎంతో సంతోషిస్తున్నానని చెప్పారు. ఈ విజయం మీదేనని అన్నారు. పార్లమెంట్ లో మీ గొంతుకనవుతానని... వయనాడ్ గళం వినిపించేందుకు ఎదురుచూస్తున్నానని చెప్పారు.

వివరాలు 11లో..

## ప్రపంచంలో ధనవంతుడిగా

# ఎలన్ మస్క్

- మూడేళ్లలో 40 శాతం పెరిగిన కంపెనీ షేర్లు
- 347 బిలియన్ డాలర్లుకు చేరిన ఆస్తులు



పెన్ పవర్ డెస్క్: ప్రపంచంలో అత్యంత ధనవంతుడిగా టెస్లా, ఎక్స్ (ట్విట్టర్) సీఈవో ఎలన్ మస్క్ అవతరించారు. ప్రస్తుతం ఆయన ఆస్తుల విలువ 347 బిలియన్ డాలర్లకు చేరింది. టెస్లా కార్ల షేర్ల విలువ పెరగడంతో ఆయన ఆస్తుల విలువ పెరిగింది. కాగా అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో డొనాల్డ్ ట్రంప్

వివరాలు 11లో..

## మహారాష్ట్ర తదుపరి

# సీఎం ఎవరు?

### ప్రస్తుత ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే ఆసక్తికర వ్యాఖ్యలు




- తదుపరి సీఎంని మహాయుతి కూటమి నిర్ణయిస్తుందన్న ఏక్‌నాథ్ షిండే
- అఖండ విజయం అందించిన ఓటర్లకు ధన్యవాదాలు తెలిపిన సీఎం
- ఎన్నికల ఫలితాల ద్వారా విపక్షాల ఆరోపణలకు సమాధానం ఇచ్చామని వ్యాఖ్య

పెన్ పవర్ డెస్క్:మహారాష్ట్ర ఎన్నికల్లో అఖండ విజయం దిశగా బీజేపీ సారథ్యంలోని మహాయుతి కూటమి దూసుకెళ్తోంది. ఎగ్జిట్ పోల్ అంచనాలకు అనుగుణంగా ఎన్నికల ఫలితాలు వెలువడుతుండడంతో ఎన్డీయే కూటమి మరోసారి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడం ఖాయమైంది. దీంతో ఎన్నికల ఫలితాలపై ప్రస్తుత సీఎం ఏక్‌నాథ్ షిండే తొలిసారి స్పందించారు.

వివరాలు 11లో..

## జగన్ ఏం చేసినా తప్పు...

# చంద్రబాబు ఏది చేసినా ఒప్పా?

- సెగ పుట్టిస్తున్న 'సెకీ'తో గత ప్రభుత్వం ఒప్పందం
- ఈ ఒప్పందం ద్వారా అప్పటి సీఎం జగన్‌కి భారీ మొత్తంలో లంచం అందినట్టు కథనాలు
- ఈ నేపథ్యంలోనే జగన్ అవినీతి అంతర్జాతీయ స్థాయి దాటిందంటూ టీడీపీ నేతల విమర్శ
- టీడీపీ శ్రేణులు చేస్తున్న విమర్శలపై మాజీ మంత్రి మండిపాటు



పెన్ పవర్ డెస్క్:జగన్ ఏం చేసినా తప్పు... చంద్రబాబు ఏది చేసినా ఒప్పు అన్నట్లుగా టీడీపీ నేతలు మాట్లాడుతున్నారని మాజీ మంత్రి, వైసీపీ కీలక నేత గుడివాడ అమర్‌నాథ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. గత ప్రభుత్వ హయాంలో సోలార్

వివరాలు 11లో..

## మహారాష్ట్ర ఎన్నికల ఫలితాలు ఊహించలేదు




- మహారాష్ట్ర ఫలితాలను విశ్లేషిస్తామన్న రాహుల్ గాంధీ
- జార్ఖండ్ ప్రజలకు ధన్యవాదాలు తెలిపిన రాహుల్ గాంధీ
- ప్రియాంక వయనాడ్ సర్వతోముఖాభివృద్ధికి పాటుపడుతుందన్న రాహుల్

పెన్ పవర్ డెస్క్:మహారాష్ట్ర ఎన్నికల ఫలితాలు ఇలా వస్తాయని ఊహించలేదని లోక్ సభ లో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ అన్నారు. మహారాష్ట్రలో బీజేపీ కూటమి మహా యుతి 232 సీట్లు, కాంగ్రెస్ తో కూడిన ఎంవీఏ కూటమి

వివరాలు 11లో..



## ప్రధాని మోదీకి ఫోన్ ద్వారా శుభాకాంక్షలు తెలిపిన ఏపీ సీఎం చంద్రబాబు

- మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో మహాయుతి కూటమి విజయం
- హర్షం వ్యక్తం చేసిన ఏపీ సీఎం చంద్రబాబు
- మోదీ నాయకత్వ సత్తాకు నిదర్శనమని వెల్లడి

పెన్ పవర్ డెస్క్:మహారాష్ట్రలో మహాయుతి (ఎన్డీయే) కూటమి గ్రాండ్ విక్టరీ సాధించడం పట్ల ఏపీ సీఎం చంద్రబాబు ఫోన్ ద్వారా ప్రధాని నరేంద్ర మోదీకి శుభాకాంక్షలు తెలియజేశారు. ఎన్డీయే కూటమి మహారాష్ట్ర ఎన్నికల్లో విజయం సాధించి, మరోసారి ప్రభుత్వం ఏర్పాటు చేయనుండడం పట్ల చంద్రబాబు హర్షం వ్యక్తం చేశారు. ప్రధాని మోదీతో పాటు కేంద్రమంత్రి, బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డాకు కూడా చంద్రబాబు కంగ్రాట్స్ చెప్పారు. ఈ విజయం ఎన్డీఏ పాలనకు, మోదీ నాయకత్వ సామర్థ్యానికి నిదర్శనమని అభివర్ణించారు.

# అంజలి శనివారం పంచాయితీ

- జంగం చెట్టు గ్రామంలో సిసి రహదారి నిర్మాణం:-
- సర్పంచ్ పేట్ల రాజబాబు.

**చింతపల్లి పెన్ పవర్ నవంబర్ 23** మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులతో నిర్మిస్తున్న సిమెంటు రహదారిని సద్వినియోగం చేసుకోవాలని అంజలి శనివారం పంచాయతీ సర్పంచ్ పేట్ల రాజబాబు అన్నారు. ఆ పంచాయితీ కి చెందిన జంగం చెట్టు గ్రామంలో ఉపాధి హామీ పథకం నిదులతో నిర్మిస్తున్న 450 మీటర్ల సిమెంట్ రహదారి పనులను ఉపాధి హామీ ఉద్యోగులు, గ్రామస్తులతో కలిసి లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా సరైన రహదారులకు నోచుకోని గిరి గ్రామాలలో ఉపాధి హామీ నిధులతో సిమెంటు రహదారి నిర్మాణ పనులు ప్రారంభించుకోవడం శుభ పరిణామం అన్నారు. ఈ రహదారి నిర్మాణాలను వేగవంతంగా పూర్తి



చేసేందుకు గ్రామస్తులు సహకరించాలన్నారు, అదే క్రమంలో రహదారి నిర్మాణాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ వార్డ్ సభ్యులు వి మచ్చ కొండ, కే గిరి, మాజీ ఎంపీటీసీ పోతురాజు, ఎన్ నూకరాజు, ఉంర్ర మల్లేశ్వరరావు, పి కామేష్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

10 YEAR ANNIVERSARY 2014 - 2024
పెన్ పవర్
ఉత్తరాంధ్ర
శ్రీకాకుళం । మన్యం । విజయనగరం । విశాఖపట్నం । అనకాపల్లి । అల్లూరి జిల్లా

# ఎన్టీఆర్ భరోసా పెన్షన్ స్కీమ్ 3 నెలల బకాయిల చెల్లింపు

**జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్**

**స్టాఫ్ రిపోర్టర్,పాడేరు,గూడెం కొత్తవీధి,పెన్ పవర్,నవంబర్ 23**:ఎన్టీఆర్ భరోసా కింద మూడు నెలల బకాయిల చెల్లింపును నవంబర్ ఒకటవ తేదీ నుండి అమలులోకి వచ్చేలా ప్రభుత్వం ఉత్తర్వులు దాఖలు చేసిందని,ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్ లబ్ధిదారులకు ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేసారు.ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం పెన్షన్ పంపిణీ వ్యవధిలో అందుబాటులో లేని,పెన్షన్ తీసుకోని పింఛనుదారులకు మూడు నెలల వరకు పెన్షన్ బకాయిలు చెల్లించబడతాయని తెల్లిపారు.ఈ బకాయిల చెల్లింపు నవంబర్,ఒకటినుండి నుండి అమలులోకి వస్తుందని,డిసెంబర్ ఒకటి నుండి విడుదల చేయబడుతుందని స్పష్టం చేసారు.ఎవరైనా పెన్షనర్ ఏదైనా కారణం చేత పెన్షన్ తీసుకోకపోతే,అది తాత్కాలిక వలసగా పరిగణించ బడుతుందన్నారు.ఎవరైనా పెన్షనర్ ఒక నెలలో పింఛను (తాత్కాలిక వలస) తీసుకోకపోతే,ఒక నెల బకాయితో పాటు 2వ నెలలో. 2వ నెలలో కూడా తీసుకోని పక్షంలో ఎన్టీఆర్ భరోసా పింఛను రెండు నెలల బకాయిలతో పాటు 3వ నెలలో చెల్లిస్తామన్నారు. అయితే పింఛనుదారులు 3 నెలలు నిరంతరంగా పెన్షన్ తీసుకోక పోతే,వారిని శాశ్వత వలసగా పరిగణించి వారి పెన్షన్ నిలిపివేయబడుతుందని స్పష్టం చేసారు.శాశ్వత వలస పెన్షనర్లు సంబంధిత ఎంపిడిఓల ద్వారా రోల్‌బ్యాక్ కోసం అభ్యర్థన చేసుకోవచ్చున్నారు.రోల్ బ్యాక్ పెన్షన్ ఎలాంటి బకాయిలు లేకుండా విడుదల చేయడం జరుగుతుందన్నారు. జిల్లాలోని పింఛను పంపిణీ కార్యకర్తలందరూ మార్పుల ప్రకారం పింఛను పంపిణీ చేయాలని,నిబంధనల గూర్చి పింఛనుదారులకు అవగాహన కల్పించాలని కలెక్టర్ ఆదేశించారు.జిల్లాలోని ఎంపీడీఓలందరూ పింఛను పంపిణీని పర్యవేక్షించాలని, సక్రమంగా పంపిణీ చేయాలని, పంపిణీని ముగించిన తర్వాత వెంటనే చెల్లించని పింఛను మొత్తాన్ని ప్రభుత్వానికి జమ చేయాలని కలెక్టర్ ఆదేశించారు.పింఛను పంపిణీని,చెల్లించని పింఛను మొత్తాన్ని జమ చేసేలా పర్యవేక్షించాలని డిఆర్డిఎ ప్రాజెక్ట్ డైరెక్టరును ఆదేశించారు.

**ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పథకం జీవిత భాగస్వామికి మంజూరు**

కుటుంబ పోషణ కోసం ప్రతి నెలా ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పథకం కింద లబ్ది పొందుతున్న పెన్షనర్ మరణిస్తే జీవిత భాగస్వామికి పెన్షన్ (వితంతువు) వెంటనే మంజూరు చేసేలా ప్రభుత్వం మరో ఉత్తర్వు జారీ చేసిందని కలెక్టర్ తెలిపారు.పెన్షనర్ మరణం నవంబర్ ఒకటి లేదా తర్వాత సంభవిస్తే, జీవిత భాగస్వామి పెన్షన్ డిసెంబర్ ఒకటి నుండి మంజూరు చేయడం జరుగుతుందని కలెక్టర్ స్పష్టం చేసారు.ప్రతి నెలా పెన్షన్‌ల పంపిణీ పూర్తయిన తర్వాత, చెల్లించని పెన్షనర్‌ల రిమార్క్స్ క్యాప్చర్ చేయడం జరుగుతుందన్నారు. పురుష పెన్షనర్ కోసం డెత్ రిమార్క్స్ ను క్యాప్చర్ చేసేటప్పుడు,జీవిత భాగస్వామి యొక్క వివరాలు జీవిత భాగస్వామి ఆధార్ నంబర్ మరియు కాంటాక్ట్ నంబర్ వంటివి తీసుకోవాలని వివరించారు.గుర్తించబడిన మరణించిన పింఛనుదారు వివరాలు నిర్ధారణ కోసం పంచాయితీ కార్యదర్శికి పంపాలన్నారు.వెల్ఫేర్ ఎడ్యుకేషన్ అసిస్టెంట్ లేదా వెల్ఫేర్ అండ్ డెవలప్‌మెంట్ సెక్రటరీ మరణ ధృవీకరణ పత్రాన్ని అప్‌లోడ్ చేసి జీవిత భాగస్వామి యొక్క సాధారణ అర్హత ప్రమాణాలతో ధృవీకరి0చాలన్నారు. పెన్షనర్ డెత్ సర్టిఫికేట్,జీవిత భాగస్వామి ఆధార్ నంబర్ వంటి పత్రాలు అర్హులైన దరఖాస్తులు పింఛను మంజూరు కోసం ఎంపీడీఓ కు పంపించడం జరుగుతుందన్నారు.వారు అర్హత ప్రకారం మంజూరు నిర్ణయం తీసుకుంటారని వివరించారు. అయితే అనర్హమైన కేసులకు సంబంధించి దరఖాస్తుదారునికి తెలియజేయాలని ఆదేశించారు.జీవిత భాగస్వామి (వితంతువు) పెన్షన్ ప్రతి నెల 15వ తేదీలోపు మంజూరు చేయడం జరుగుతుందని,తదుపరి నెలలో పెన్షన్ విడుదల చేస్తారని కలెక్టర్ తెలిపారు. ప్రతినెలా భార్యాభర్తల పింఛను మంజూరుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని ఎంపీడీఓలను ఆదేశించారు.డిఆర్డిఎ ప్రాజెక్ట్ డైరెక్టర్ పర్యవేక్షి0చి తదుపరి చర్య నిమిత్తం జిల్లా కలెక్టర్ కు నివేదిక అందజేయాలని ఆదేశించారు.



# పెన్ పవర్ వార్త కథనాన్ని స్పందించిన గిరిజన సంఘం,
# సిపిఎం, సిఐటియు నాయకులు, మండల అధికారులు.





**"ఛత్తాం" గ్రామ సమస్యలు పరిష్కారించాలని కోరుతూ మండల తహసిల్దార్ కు వినతిపత్రం.**

**"ఛత్తాం" గ్రామస్తులకు రేషన్, ఆధార్, జాబ్ కార్డు, రహదారి, విద్యుత్ సౌకర్యం కల్పనకు కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్తానన్నా మండల తహసిల్దార్ నరసమ్మ.**

పెన్ పవర్ EXCLUSIVE ఎఫెక్ట్

**ముంచంగిపుట్టు, పెన్ పవర్, నవంబర్ 23.**"ఛత్తాం" గ్రామంపై పెన్ పవర్ పత్రికలో ప్రచురితమైన "అల్లూరి జిల్లాలో రెవెన్యూ రికార్డులో పేరులేని గిరిజన గ్రామం" అను ప్రత్యేక కథనాలపై ఆదివాసి గిరిజన సంఘం, సిపిఎం, సిఐటియు నాయకులు, మండల అధికారులు స్పందించారు. "ఛత్తాం" గ్రామస్తులకు మౌలిక సదుపాయాలు కల్పించాలని శనివారం సిపిఎం, గిరిజన సంఘం, సిఐటియు నాయకులు తహసిల్దార్ కు వినతిపత్రాని అందజేశారు. వివరాల్లోకెళ్ళితే.. అల్లూరి సీతారామరాజు జిల్లా, ముంచంగిపుట్టు మండలంలో గల "ఛత్తాం" గ్రామ ప్రజలకు ఆధార్ కార్డులు, రేషన్ కార్డులు, జాబ్ కార్డులు, రహదారి సౌకర్యం, విద్యుత్ సదుపాయం, మౌలిక సదుపాయాల లేవని, కనీసం రెవెన్యూ గ్రామముగా కూడ గుర్తింపు లేవని "పెన్ పవర్" పత్రికలో వచ్చిన కథనాలకు స్పందిస్తూ.. ముంచంగిపుట్టు మండల సిపిఎం, సిఐటియూ, గిరిజన సంఘం నాయకులు, ఛత్తాం గ్రామస్తులతో కలసి మండల తహసిల్దార్ నరసమ్మకు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సంధర్భంగా సిపిఎం మండల కార్యదర్శి, లక్ష్మీపురం సర్పంచ్ కొర్ర త్రినాథ్, గిరిజన సంఘం మండల అధ్యక్షుడు ఎం.ఎం శ్రీను పాత్రికేయులతో మాట్లాడుతూ.. ముంచంగిపుట్టు మండలానికి చెందిన "ఏడుకొండలబంద" అనే గ్రామస్తులు ఆరు సంవత్సరాల క్రితం సుమారు ఏడు కుటుంబాలు జీవనోపాధి కొరకు మాకవరం గ్రామ పంచాయతీ పరిధిలో "ఛత్తాం" అనే ప్రాంతంలో వలస వెళ్ళి స్థిర నివాసం ఏర్పాటు చేసుకొని "ఛత్తాం" అని గ్రామం పేరు పెట్టుకొని నివాసం ఉంటున్నారన్నారు. పివిటీజీ నిరుపేద కుటుంబాలైన ఈ గ్రామస్తులకు రేషన్ కార్డులు, ఆధార్ కార్డులు, పింఛన్లు, ఇల్లు, విద్యుత్, రహదారి సౌకర్యము లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నా రన్నారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం వెంటనే స్పందించి తక్షణమే ఆధార్, రేషన్ జాబ్ కార్డులు, విద్యుత్ సౌకర్యం, రహదారి సౌకర్యం కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నమన్నారు. పీఎం జన్ మన్ ద్వారా విద్యుత్ సదుపాయం, గృహాలు మంజూరు చేయాలని, జాబ్ కార్డులు అందించి ఉపాధి హామీ పనులు కల్పించాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈ సందర్భంగా వినతి పత్రాన్ని స్వీకరించిన మండల తహసీల్దార్ నరసమ్మకు పాత్రికేయులు వివరణ కోరగా ఆమె మాట్లాడుతూ.. ఈ విషయం పత్రిక ద్వారా తెలిసిందని, గ్రామంలో తమ సిబ్బందిని పంపించి పూర్తి వివరాలు సేకరించి ఎవరికైతే రేషన్ కార్డులు, ఆధార్ కార్డులు లేకుండా ఉన్నారో, ఈ విషయాన్ని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు పి భీమరాజు, కొర్ర నర్సయ్య, కొర్ర శంకర్రావు, తాంగుల జీనబంధు గ్రామస్తులు గొల్లోరి చంద్రుబాబు, గొల్లోరి కేశవరావు, వంతాల లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.



# 108 అంబులెన్స్ సర్వీసులను ప్రభుత్వమే నిర్వహించాలి, ఉద్యోగుల న్యాయమైన సమస్యలు పరిష్కరించాలి....





● అఖిలపక్ష పార్టీలు, ప్రజాసంఘాల డిమాండ్.

**కురుపాం/పార్వతీపురం: పెన్ పవర్(నవంబర్–23):** పార్వతీపురం గిరిజన సామాజిక భవనంలో శనివారం నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో... సిఐటియు రాష్ట్ర కార్యదర్శి కే సుబ్బారావమ్మ, ఏపీ ఎన్జీవో జిల్లా అధ్యక్షులు జి కిషోర్, కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ జేఏసీ జిల్లా కన్వీనర్ బి.వి రమణ తదితర వక్తలు మాట్లాడుతూ 2005వ సంవత్సరం నుండి ప్రజలకు సేవలు అందిస్తున్న 108 వ్యవస్థ నిర్వహణ ను కార్పొరేట్ సంస్థలకు అప్పగించడం వలన అంబులెన్స్ సేవల్లో నాణ్యత కొరవడిందని, కోట్లాది రూపాయల ప్రజాధనం దుర్వినియోగం అవుతుందని,అంబులెన్స్ లు అత్యవసర పరిస్థితులలో సకాలంలో చేరుకోక అనేకమంది అత్యవసర వైద్య సేవలు అందక మరణిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.. ప్రభుత్వం నిర్వహించాల్సిన 108 వ్యవస్థలో కార్పొరేట్ శక్తులు ప్రవేశించి తమ లాభాలను పెంచుకునేందుకు ఈ అంబులెన్స్ వ్యవస్థను నిర్వీర్యం చేస్తున్నారని విమర్శించారు.. ఈ 108 వ్యవస్థలో పనిచేస్తున్న 3,500 మంది సిబ్బందికి కనీస వేతనాలు, ఉద్యోగ భద్రత కల్పించడం లేదని, ప్రమాదవశాత్తు మరణిస్తే వారి కుటుంబాలకు పరిహారం చెల్లించడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ 108 వ్యవస్థలో పని చేస్తున్న ఉద్యోగులను ప్రభుత్వ ఉద్యోగులు గా గుర్తించి కనీస వేతనాలు అమలు చేయాలని, ఉద్యోగ బద్రత కల్పించాలని డిమాండ్ చేశారు..

ఈ సమస్యలపై ఇప్పటికే అనేక దఫాలుగా గత ప్రభుత్వానికి,ఈ ప్రభుత్వానికి విన్నవించుకున్నామని అయినప్పటికీ సమస్యలు పరిష్కారానికి చర్యలు చేపట్టడంలో తాత్సారం చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.. ఇప్పటికైనా ప్రభుత్వం 108 ఉద్యోగుల న్యాయమైన సమస్యలు పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు...

ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో తెలుగుదేశం పార్టీ నాయకులు గుంట్రెడ్డి రవికుమార్, జనసేన పార్టీ నాయకులు,జి శ్రీనివాసరావు, బిజెపి అధ్యక్షులు ద్వారపురెడ్డి శ్రీనివాసరావు, సిపిఎం నాయకులు సంచాన ఉమామహేశ్వరరావు సిపిఐ ఎంఎల్ నాయకులు పి సంఘం, సిఐటియు జిల్లా కార్యదర్శి పై మన్మధరావు, బంకురు సూరిబాబు,పట్టణ పౌర సంక్షేమ సంఘం కార్యదర్శి పాకల సన్యాసిరావు, గిరిజన సంక్షేమ సంఘం ఉత్తరాంధ్ర జిల్లాల కార్యదర్శి పాలక రంజిత్ కుమార్, యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు టి రమేష్, 104 ఉద్యోగ సంఘం నాయకులు జి దుర్గారావు ,చెరువుల పరిరక్షణ సమితి నాయకులు వంగల దాలి నాయుడు, తదితరులు పాల్గొని మద్దతు తెలిపారు.... ఈ రౌండ్ టేబుల్ సమావేశానికి108 ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు గొర్లి అప్పలనాయుడు అధ్యక్ష వహించారు ఈ కార్యక్రమంలో యూనియన్ కార్యదర్శి తెర్లి వెంకటరమణ, తేంటూ రాంబాబు , ఆవాల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు ప్రారంభించారు...

## ఉక్కు లో భద్రతకే మొదటి ప్రాధాన్యత..సీజీఎం వర్క్స్ యూ. శ్రీధర్

● సొంత భద్రతతోనే ప్రమాదాలు అరికట్టగలం.



**గాజువాక: పెన్ పవర్ నవంబర్ 23:** ఉక్కు లో భద్రతకే మొదటి ప్రాధాన్యత అని ఉక్కు కర్మాగారం లో ప్రమాదాలు జరగకుండా ఉండేందుకు ప్రతి ఒక్కరు బాధ్యత గా భద్రత ప్రమాణాలు పాటించాలని ఉక్కు సీజీఎం వర్క్స్ ఇంచార్జ్ యూ. శ్రీధర్ అన్నారు. శనివారం ఉక్కు ట్రైనింగ్ సెంటర్ లో డిపార్ట్మెంట్ సేఫ్టీ కమిటీ మెంబెర్స్ కి భద్రత అవగాహన పై ప్రత్యేక వర్కుషాప్ కార్యక్రమం ఏర్పాటు చేసారు. ఈ కార్యక్రమం కి ముఖ్య అతిధిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ కర్మాగారం లో భద్రతలో లోపాలు ఉంటే యాజమాన్యం దృష్టి కి తీసుకొని వచ్చి సమిష్టి గా పరిష్కరించి ప్రమాదాలు జరగకుండా చూసుకోవాలని అన్నారు.ఉక్కు కర్మాగారం లో ప్రతి కార్మికుడు సొంత బాధ్యత గా భద్రత ప్రమాణాలు పాటించాలని, ఒక్క ప్రమాదం తో కుటుంబం విచ్ఛిన్నం అయిపోతుందని, సురక్షిత పని వాతావరణం మన అందరి విజయానికి పునాది అని అటువంటి వాతావరణం తో ఉక్కు ఉత్పత్తి సాధించాలని అన్నారు.ప్రతి కార్మికుడి భద్రత మన బాధ్యత అనుకున్నప్పుడే మనం ప్రమాదాలని అరికట్టగలమని అన్నారు.మొదటిసారి గా భద్రత అవగాహన పై వర్కుషాప్ నిర్వహిస్తుండటం అభినందనియమని భవిష్యత్ లో మరిన్ని భద్రత అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేసి కార్మికులు కి భద్రత పై పూర్తి అవగాహన కల్పించాలని, మన భద్రతే మన బలం అని,కాంట్రాక్టు కార్మికులు కి కూడా ఇటువంటి కార్యక్రమాలు ఏర్పాటు చేసి అవగాహన కల్పించాలని సూచించారు.ఈ కార్యక్రమం లో సీజీఎం సర్వీసెస్ ప్రవీణ్ కుమార్, సుందర్ కుమార్, ఎం. ఎస్. ఎన్ రాజు, ఏఐటీయూసీ ప్రెసిడెంట్ కే. సత్యనారాయణ రావు, సెంట్రల్ సేఫ్టీ కమిటీ కే. భాస్కర్ నాయుడు, మాటూరి రాము, యల్లపు సాంబ శివ రావు, ఉప్పు మీరా, డి. భారతి, భద్రత విభాగం అధికారులు వరప్రసాద్, రుద్రప్ప, వర్గీస్, మోహన్ రావు, వర్మ, డిపార్ట్మెంట్ సేఫ్టీ కమిటీ మెంబెర్స్ తదితరులు పాల్గొన్నారు.

## జగ్గు సెంటర్ కూడలి ఆధునికీకరణ పనులు పూర్తి .



**గాజువాక :పెన్ పవర్, నవంబర్ 23 .** గాజువాక నియోజక వర్గం లోని 72 వ వార్డు పరిది జగ్గు సెంటర్ కూడలి ఆధునికీకరణ పనులు పూర్తి కావచ్చాయని వార్డు కార్పొరేటర్ ఏ.జె స్టాలిన్ తెలిపారు .15 వ ఆర్థిక సంఘం నిధులు రూ . 66 లక్షలతో ఆధునికీకరణ పనులు పూర్తి చేశామని అన్నారు . గాజువాక నియోజక వర్గ పరిది లోని ప్రధాన కూడళ్లలో జగ్గు సెంటర్ కూడలి ఒకటని అన్నారు . నాలుగు రోడ్ల కూడలి ఐన ఈ సెంటర్ ను పూర్తి స్థాయి లో అభివృద్ధి చేశామన్నారు . రోడ్లు వెడల్పు తో పాటు డ్రైనేజీ పనులకు శ్రీకారం చుట్టామని అన్నారు .ఇరుకుగా ఉండే ఈ కూడలి ని అభివృద్ధి చేశామని అన్నారు. శనివారం కార్పొరేటర్ స్టాలిన్ సిపిఐ ప్రతినిధివర్గం తో కూడలి ఆధునికీకరణ పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో గాజువాక నియోజక వర్గ సీపీఐ కార్యదర్శి కసి రెడ్డి సత్యనారాయణ , నాయకులు జి. ఆనంద్ , అప్పా రీ విష్ణు మూర్తి, కెంగువ అచ్యుత రావు ఉన్నారు

## ఇక కొయ్యూరులో యూనియన్ బ్యాంక్ సేవలు...?

● జాతీయ బ్యాంకుకై ఎదురుచూస్తున్న వినియోగదారులు

**కొయ్యూరు,పెన్ పవర్ నవంబర్ 23:** మండల కేంద్రమైన కొయ్యూరులో యూనియన్ బ్యాంక్ బ్రాంచి ఏర్పాటు కానున్నట్టు తెలుస్తోంది. ఈ మేరకు ఇప్పటికే యూనియన్ బ్యాంక్ శాఖ అధికారులు మండల కేంద్రాన్ని పరిశీలించి, బ్యాంక్ ను ఏర్పాటు చేసేందుకు సన్నద్ధమవుతున్నట్టు తెలిసింది. వేల సంఖ్యలో వినియోగదారులు గల మండల కేంద్రమైన కొయ్యూరులో నేటికీ జాతీయ బ్యాంకు లేదు. స్థానికంగా ఉన్న ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్ ఒకటే బ్యాంకు వినియోగదారులకు ఆధారం. అయితే మండల కేంద్రంలో జాతీయ బ్యాంకు ఏర్పాటు చేయాలని స్థానికులు ఎప్పటినుండో కోరుతున్నారు. గతంలో మండల కేంద్రంలో అప్పటి ఐటిడిఎపిఓ హరినారాయణన్ ప్రత్యేక చొరవతో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఏర్పాటుకు దాదాపు ఏర్పాట్లు పూర్తయ్యాయి. అయితే ఈ లోగా పిఓ హరి నారాయణన్ ఆకస్మిక బదిలీ కావడంతో ఆ సన్నాహాలు అంతటితో ఆగిపోయాయి. మండలంలోని శరభన్నపాలెం పేరిట ఇండియన్ బ్యాంక్ ఉన్నప్పటికీ, అది గొలుగొండ మండలం, కృష్ణదేవి పేటలో నడపబడుతోంది. మండల కేంద్రం పరిసర గ్రామాల వినియోగదారులు జాతీయ బ్యాంకు సేవల కొరకై కృష్ణదేవి పేటలోని ఇండియన్ బ్యాంక్, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా పైనే ఆధారపడుతున్నారు. అయితే అనూహ్యంగా మండలంలోని ఆడాకులలో మాత్రం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నెలకొల్పబడటం గమనార్హం. ఇక మండల కేంద్రంలో జాతీయ స్థాయి బ్యాంక్ ఏర్పాటు ఒక కలే అనుకుంటున్న సమయంలో యూనియన్ బ్యాంక్ ఏర్పాటుకు సన్నాహాలు జరుగుతున్నాయన్న 'వార్త' స్థానిక బ్యాంకు వినియోగదారుల్లో జాతీయ ఆశలను చిగురింప చేస్తోంది.

## అనంత పద్మనాభస్వామి దీపోత్సవం పోస్టర్ఆవిష్కరణ

● భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు



**భీమిలి, పెన్ పవర్, నవంబర్ 23 :** అనంత పద్మనాభస్వామి దీపోత్సవం ఏర్పాట్లపై శనివారం భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు సమీక్షించాను. రెవిన్యూ, ఎండోమెంట్స్, హెల్త్, విద్యుత్, పోలీస్ తదితర విభాగాలు సమన్వ యంతో దీపోత్సవాన్ని విజయవంతం చేయా లని సూచించారు. ఈ ఉత్సవానికి హాజరయ్యే లక్షన్నర మంది భక్తులకు తగిన సౌకర్యాలు కల్పించేలా ఆ ఏర్పాట్ల చేయాలన్నారు.. అనంతరం దీపోత్సవం పోస్టర్ ను ఆవిష్కరించారు. ముందుగా అనంత పద్మనాభ స్వామి దర్శించుకున్నారు.

## ఏపి కి సినీ పరిశ్రమ తరలివస్తేనే మరింత మందికి ఉపాధి అవకాశాలు





● ఆదిశగా ప్రతీ ఒక్కరూ కృషి చేయాలి
● పవన్ కళ్యాణ్ కళాపీఠం ఆధ్వర్యంలో మెగా సంగీత విభావరి

**స్టాపర్ రిపోర్టర్, పెన్ పవర్, విశాఖపట్నం నవంబర్ 23. :** ఆంధ్రప్రదేశ్ కు వీలైనంత త్వరగా సినిమా పరిశ్రమ తరలివస్తేనే మరింత మంది కళాకా రులకు మెరుగైన ఉపాధి అవకాశాలు లభిస్తా యని ఏపి ఫిల్మ్ ఇండస్ట్రీ ఫెడరేషన్ ఛైర్మన్ , ఉపకార్ ట్రస్టు ఛైర్మన్ కంచర్ల అచ్యుతరావు అన్నారు. శనివారం ఇక్కడ పౌరగ్రంధాలయంలో పవన్ కళ్యాణ్ కళాపీఠం ఆధ్వర్యంలో నిర్వహిం చిన మెగా సంగీత విభావరి కార్యక్రమానికి అచ్యుతరావు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఏ.పి.కి సినీ పరిశ్రమ తరలివచ్చే విధంగా కూటమి నేతలంతా కృషి చేయాలని కోరారు. అలాగే ఉత్తరాంధ్రలో కూడా సినిమా రంగానికి సంబంధించి అపారమైన వనరులు అందుబాటులో ఉన్నాయని వాటిని సినీ నటు లు, దర్శక నిర్మాతలు సద్వినియోగం చేసుకోవ డం వల్ల ఈ ప్రాంతం కూడా మరింత అభివృద్ధి చెందేందుకు దోహదం చేస్తుందన్నారు. గౌరవ అతిధులుగా 32వ వార్డు కార్పొరేటర్ కందుల నాగరాజు, జనసేన డాక్టర్స్ సెల్ రాష్ట్ర అధ్యక్షు లు బొడ్డేపల్లి రఘు, జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి గంట్ల శ్రీనుబాబు తదితరులు పాల్గొని మాట్లాడుతూ నగరంలో నిత్యం అనేక కార్యక్రమాలు నిర్వహించే కళాకారులను ప్రభుత్వంతో పాటు ఆర్థికంగా ఉన్న స్థితిమంతు లు కూడా ఆదుకోవాల్సిన అసరం ఉందన్నారు. కళాకారులు నిరంతరం ప్రజలందరిని మెప్పిస్తున్నారని, అయితే వారికి కూడా అనేక సమస్య లు ఉన్నాయని వాటి పరిష్కారానికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని తాము ఆశిస్తున్నట్లు చెప్పారు. పవన్ కళ్యాణ్ కళాపీఠం గౌరవ అధ్య క్షులు గెంబలి జగదీష్ , అధ్యక్షులు మెరుపు వరప్రసాద్, కార్యదర్శి పీలా హరిప్రసాద్, కన్వీన ర్ కె.ఇందిరా ప్రియదర్శినితో పాటు చెన్నా తిరుమల రావు, సన్ మూర్తి, ఇతర కళాకారు లు ఆయా కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా నిర్వహించిన మెగా సంగీత విబావరి ప్రేక్షకులను విశేషంగా అలరించింది.

## విద్యార్థుల ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలి

:పార్వతీపురం మన్యం జిల్లా మలేరియా అధికారి మణి



**కురుపాం,పెన్ పవర్ (నవంబర్ 23 ):** విద్యార్థుల ఆరోగ్యంపై ఉపాధ్యాయులు వైద్య సిబ్బంది శ్రద్ధ వహించాలని జిల్లా మలేరియా అధికారి మణి సూచించారు. శనివారం కురుపాం ఏపీ గురుకుల రెసిడెన్షియల్ బాలిక ఉన్నత పాఠశాలలో ఆమె పరిశీలించారు. విద్యార్థుల ఆరోగ్యంపై ప్రిన్సిపల్ సత్యవతిని అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు ఎలాంటి అనారోగ్యం వచ్చిన వెంటనే వైద్య సిబ్బందికి తెలియచేయాలని, అలాగే వైద్య పరీక్షలు చేయించాలని కోరారు మలేరియా వచ్చిన విద్యార్థులకు క్రమం తప్పకుండా మాత్రలు వేయించాలని అన్నారు. పాఠశాల పరిసరాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మలేరియా సబ్ యూనిట్ అధికారి కె. రాధాకృష్ణ,ఎంపీహెచ్ఈఓ కృష్ణ ,హెల్త్ అసిస్టెంట్ టి.శ్రీనివాసరావు,వైద్య సిబ్బంది పాల్గొన్నారు

## :క్రమశిక్షణ కఠోరశ్రమ మంచి గుణాలు మనిషిని ఉన్నత స్థాయికి తీసుకువెళతాయి.....

● పార్వతీపురం మన్యం జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శత్రుచర్ల పరీక్షిత్ రాజు..



**కురుపాం/జియ్యమ్మవలస, పెన్ పవర్(నవంబర్ - 23).** క్రమశిక్షణ కఠోర శ్రమ మంచి గుణాలు మనిషిని ఉన్నత స్థాయికి తీసుకువెళ్తాయని పార్వతీపురం మన్యం జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శత్రుచర్ల పరీక్షిత్ రాజు అన్నారు శనివారం జియ్యమ్మవలస మండలం చినమేరంగి గ్రామంలో భగవాన్ శ్రీ సత్య సాయి భజన మందిరం ఆవరణలో సత్య సాయి బాబా 99 వ జన్మదిన వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన శత్రుచర్ల పరీక్షిత్ రాజు జ్యోతి ప్రజ్వలన చేసి సత్యసాయి పతాకావిష్కరణ చేసి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మానవసేవే మాధవసేవ సత్యసాయి అన్నారని ప్రతి ఒక్కరూ సేవా దృక్పథం అలవర్చుకోవాలన్నారు విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకుంటే ఉన్నత స్థాయికి వెళతారని చెప్పారు చినమేరంగి ప్రభుత్వ జూనియర్ కాలేజ్ ప్రిన్సిపల్ ఎస్. రవణ మాట్లాడుతూ సేవ చేస్తే మనం సేవ్ చేయబడతామని అందరూ సేవాభావాన్ని అలవర్చుకోవలన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక పెద్దలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## అనుకున్నదొకటైతే... జరుగుతున్నది మరొకటి..?





**ఎన్ హెచ్516ఇ రోడ్డు పనుల నిర్మాణ తీరుపై స్థానికుల అసహనం**

**కొయ్యూరు, పెన్ పవర్ నవంబర్ 23:** ఏజెన్సీ వాసుల్లో ఎన్నో ఆశలు రేపిన ఎన్ హెచ్ 516ఇ రోడ్డు నిర్మాణ తీరు స్థానికులను తీవ్ర అసంతృప్తికి గురిచేస్తోంది. దేవీపట్నం నుండి దాదాపు విజయనగరం వరకు నిర్మాణం అవుతున్న ఈ హైవే రోడ్డు, మండలంలోని కాకరపాడు నుండి చింతాలమ్మ తల్లి ఘాట్ మీదుగా కాట్రగడ్డ వరకు సాగుతుంది. హైవే రోడ్డు పనులు ప్రారంభం అవుతాయని తెలియగానే స్థానికుల్లో ఎంతో సంతోషం వ్యక్తం అయింది. తమ గ్రామాలకు చేరువలో హైవే రోడ్డు నిర్మాణం సాగుతుందని చెప్పుకొని మురిసిపోయిన సందర్భాలు ఉన్నాయి. తీరా రోడ్డు నిర్మాణం తీరు చూసి స్థానికులు అవాక్కవుతున్నారు. ఎక్కువ మలుపులతో, చెప్పుకోదగ్గ నాణ్యత ప్రమాణాలు లేకుండా, పాత రోడ్డునే వెడల్పు చేసినట్టు ఉందని ఎద్దేవా చేస్తున్నారు. చింతాలమ్మ ఘాట్ లో మలుపులు అన్ని తగ్గిపోయి, రోడ్డు స్ట్రైట్ గా వస్తుందని ఆశ పడ్డప్పటికీ, దాదాపు ఎక్కడి మలుపులు అక్కడే ఉంటూ, రోడ్డును వెడల్పు చేస్తుండటం స్థానికులను విస్మయానికి గురిచేస్తోంది. ఇదేనా మనం ఊహించుకున్న హైవే రోడ్డు అంటూ నవ్వలేక నవ్వుకుంటున్నారు. ఇదిలా ఉండగా రోడ్డు నిర్మాణ పనులలో ఇటువంటి ఇంజనీరింగ్ అధికారుల పర్యవేక్షణ లేదని, దీనితో పనుల్లో నాణ్యత తగ్గే ప్రమాదం ఉందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.

# ఆదివాసి మేధావుల మౌనం మన్యానికి తీవ్ర నష్టం:ఆదివాసీ

**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, నవంబర్ 23**:ఆదివాసి మేధావుల మౌనం మన్యానికి తీవ్ర నష్టం జరగబోతోందని ఆంధ్ర ప్రదేశ్ ఆదివాసీ జెఏసి రాష్ట్ర వైస్ చైర్మన్ మొట్టడం రాజబాబు ఆవేదన వ్యక్తం చేశారు.రాజబాబు విలేఖర్లతో మాట్లాడుతూ సమాజంలోపల సమాజం ఆదివాసి సమాజం,ఈ ఆదివాసి సమాజానికి భారత రాజ్యాంగంలోపల రాజ్యాంగం 5,6 షెడ్యూల్స్,పార్లమెంట్ లోపల పార్లమెంట్ పెసా చట్టం,శాసనసభలోపల శాసన సభ గిరిజన సలహా మండలి(టిఏసి).ఇంత ప్రత్యేకంగా ఆదివాసీ సమాజానికి మిగతా సమాజానికి తేడా ఉంటే,భిన్నత్వంలో ఏకత్వం అంటూ మిగతా సమాజంతో ఆదివాసీ సమాజాన్ని కలిపేయాలనుకోవడం దుర్మార్గం.ఆదివాసీ సమాజం ప్రత్యేకం, కనుకనే బ్రిటీష్ ఇండియాలో 1917 లోనే ఆదివాసి భూమిలపై భూబదాలయింపు నిషేధ చట్టం తీసుకొచ్చారు.భారత స్వాతంత్ర్యం అనంతరం 1950 జనవరి 26న మహోన్నతమైన భారత రాజ్యాంగం ఆమోదించబడింది.భారత రాజ్యాంగంలో 5,6 వ షెడ్యూల్స్ కూడా అదే రోజు అమోదించబడ్డాయి.1959,1970 లలో కఠినమైన భూబదాలయింపు నిషేధ చట్టాలను చేయడం జరిగింది,కానీ గిరిజనేతరులు 1959,1970కి ముందు నుండే షెడ్యూల్డ్ ప్రాంతంలో ఉన్నామని,షెడ్యూల్ ఏరియాలో కొన్ని ప్రాంతాల్లో వారు సాగు చేసుకుంటున్న భూములకు పట్టాలు తీసుకున్నారు.ఇది రాజ్యాంగ విరుద్ధమని,రాజ్యాంగంలో 5,6 వ షెడ్యూల్స్ లలో గిరిజనేతరుల గురించి ప్రస్తావనే లేదు.అలాంటప్పుడు వారికి భూములు ఎలా ఇస్తారని,ఈ మధ్య కాలంలో కొయ్యూరు మండలం ఆడాకుల పంచాయతీ పరిధిలోని భూములు తమవేనని,ఆ భూములకు పట్టాలివ్వాలని గ్రీవెన్స్ లో జిల్లా కలెక్టర్ కు గిరిజనేతరులు కోరగా,గ్రామసభ ఏర్పాటు చేసి,విచారణ జరపాలని కొయ్యూరు మండల తహసీల్దార్ కు ఆదేశించడంతో మండలంలోని ఆడాకులలో రెవెన్యూ అధికారులు గ్రామసభ ఏర్పాటు చేసారు. కానీ,వాయిదా పడింది.ఈ గ్రామసభ పెసా చట్టంకు వ్యతిరేకం.పెసా చట్టం ప్రకారం గ్రామసభ గిరిజనులతో పెడతారు,కానీ గిరిజనేతరులతో కాదు.ఒకవేళ గ్రామసభ జరిపితే



ఆడాకుల పంచాయితీలో గిరిజనేతరుల జనాభా ఎక్కువగా ఉంది కనుక గ్రామ సభ తీర్మానం ఆమోదం పొందుతుంది.అప్పుడు గిరిజనేతరులు సాగుచేస్తున్న భూమికి పట్టాలు ఇస్తారా అన్నది పెద్ద ప్రశ్న.గతంలో మాజీ మంత్రులు, శాసన సభ్యులు,వివిధ పార్టీల నాయకులు గిరిజనేతరులకు అనుకూలంగా తీర్మానం చేసారని కొయ్యూరు జెడ్పీటీసీ సభ్యులు వారా నూకరాజు చెప్పడం జరిగింది.అంటే ఆదివాసీ ప్రతినిధులు ఎలా ఆలోచిస్తున్నారో,ఎలా చేస్తున్నారో చూడండి.ఇదే కాకుండా మన్యంలో జరుగుతున్న ఇంజనీరింగ్ పనులకు సంబంధించిన అధికారులు అడ్వాన్స్ బిల్లులను ఇస్తున్నారు.అలాగే ఉపాధి హామీ పథకం పనులకు గిరిజనేతర అధికారులైన ఎంపీడీఓ,ఏపీఓలు గుత్తేదారులు పనులు చేయకుండానే కీ పెడుతున్నారు,బిల్లులు చేస్తున్నారు.ఇది జికె వీధి మండలంలో జరిగిందని,ఇన్ని అవకతవకలు జరిగుతుంటే ఆదివాసీ ప్రాంతానికి చెందిన కొంతమంది ఆదివాసి అధికారులు పట్టించుకోకపోవడం బాధకరం.కొయ్యూరు మండలంలో జరుగబోయే గ్రామ సభ గురించి కనుక్కొందామని అక్కడి ఆదివాసీ రెవెన్యూ అధికారికి ఫోన్ చేస్తే ఫోన్ డైవర్ట్ చేసారు.ఆదివాసీ చట్టాలు సక్రమంగా అమలు కావడం లేదు,జిఓలు రద్దు అయిపోతున్న,ఆదివాసీ సమాజం పెడదారి పడుతున్న ఆదివాసీ రాజకీయ నాయకులు పట్టించుకోవడం లేదు.ఆదివాసీ జెఏసిగా పోరాడుతున్నాం,కానీ చట్టంలో ఉన్న లొసుగులను ఉపయోగించుకోవడానికి గిరిజనేతరులు ప్రయత్నాలు చేస్తున్నారు.సోషల్ మీడియా లో చూస్తున్నాం కదా తెలంగాణ ప్రాంతానికి చెందిన ఒక గిరిజనేతరుడు ఏజెన్సీలో గిరిజనులతో సమానంగా భూమి మీద,ఉద్యోగ ఉపాధి, రాజకీయ పదవుల పైన హక్కులు కావాలని కోరతూ, కలెక్టర్ని ఏజెన్సీలో పర్యటించాలని కోరడం జరిగింది.భవిష్యత్తులో పెద్ద ప్రమాదం జరగబోతుంది. ఆదివాసీ చట్టాలను రక్షించుకునేందుకు ఆదివాసీలుగా న్యాయస్థానాల తలుపులు తట్టాల్సిదే.న్యాయస్థానానికి వెళ్ళలంటే ఆదివాసీ మేధావులు,ఉద్యోగుల,మిగత ఆదివాసీ ప్రజానీకం సహాయ,సహకారాలు అవసరం.ఆధాయవనరులు సమకూర్చుకొని కోర్టు మెట్లు ఎక్కాల్చిందే లేదంటే ఆదివాసీ సమాజం ప్రమాదంలో పడుతుంది.ఆదివాసీ సమాజం,ఆదివాసీ వ్యవస్థను కాపాడుకోవల్సిన బాధ్యత ఆదివాసి మేదావి వర్గానిదే. రాజస్థాన్ రాష్ట్రంలో కేవలం 2500 మంది ఆదివాసీ మేధావులు ఒక వ్యవస్థను నడుపుతున్నారు, ఇది ఒక ఉదాహరణ మాత్రమే.నాకు సంబంధం లేదు నాకు సంబంధం లేదని ఆదివాసీలు అనుకుంటే ఆదివాసీ సమాజానికే నష్టం జరగబోతుందని ఆయన అన్నారు.

## ఇద్దరిపై బైండోవర్ కేసు నమోదు



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, నవంబర్ 23:**ఒకే కుటుంబానికి చెందిన అన్నా ,చెల్లెలు భూమి విషయమై తరుచూ తగాదాలకు దిగుతుండడంతో వారిపై బైండోవర్ కేసు నమోదు చేశామని తాహాశీల్దార్ రామకృష్ణ తెలిపారు.మండలంలో గూడెం కొత్తవీధి గ్రామానికి చెందిన మొక్కలి వాసుదేవరావు,
సురకత్తి కనకమహాలక్ష్మిలు భూమి విషయమై తరచూ గొడవలకు దిగుతూ ఫిర్యాదులు చేసుకోవడంతో శనివారం తాహాశీల్దార్ కార్యాలయంలో తాహాశీల్దార్ ఇరువురిపై బైండోవర్ విధించారు.భూమి తగాదాలపై పరిష్కారం ఎంచుకోవాలే కానీ గొడవలకు దిగడం కుటుంబాలకు మంచిది కాదని తాహాశీల్దార్ వారికి కౌన్సిలింగ్ చేశారు.ఇరువురి ఫిర్యాదు మేరకు బైండోవర్ ప్రొసీడింగ్స్ జారీ చేసి వ్యక్తిగత పూచికత్తులపై విడుదల చేశారు.భూమి తగాదాలు మ్యూటేషన్ ద్వారా పరిష్కారం చేసుకోవాలని వారికి సూచించారు. బైండోవర్ కేసు నమోదు చేసినప్పటి నుండి ఎటువంటి గొడవలు గాని కొట్లాటలు గాని దిగకూడదని అలా జరిగితే జరిమానా తో పాటు కేసు నమోదు చేస్తామని వారిని హెచ్చరించారు.

## కులగణన-సామాజిక న్యాయం





- సంపదలో రాజ్యాధికారం లో వాటా కోసం పోరాడాలి
- సి.పి.ఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి జె.వి సత్యనా రాయణమూర్తి
- దేశ సంపద సృష్టికర్తలమైన మనం ఉచిత పథకాల కోసం పాకులాడకుండా సంపద
- రాజ్యాధికారంలోన్యాయమైన వాటా కోసం పోరాడాలని సి.పి ఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి జె.వి.సత్యనారాయణమూర్తి పిలుపునిచ్చారు.

**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, విశాఖపట్నం నవంబర్ 23** :శ్రామికులు శ్రమిస్తేనే సంపద పుడుతుందని, అంబానీ, ఆదానీలు సంపద సృష్టికర్తలు కాదన్నారు. “కులగణన-సామాజిక న్యాయం” అనే అంశంపై అంబేద్కర్ భవన్లో శనివారం జరిగిన సదస్సులో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. పాలకవర్గాలు అధికారం కోసం మోసాలు చేస్తూనే ఉన్నారన్నారు. మన నోరు మూయించడానికే సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని, మనకు రావాల్సిన వాటాను పొందడం మన హక్కుగా భావించాల న్నారు. మనం సృష్టిస్తున్న సంపదలో 60 శాతం సంపన్న వర్గాలకే వెళ్ళిపోతుదన్నారు. అంబేద్కర్ రాజ్యాంగం ద్వారా అనేక హక్కులు కల్పించారని ,ఆయన ఆశయాలను మనం సాధించలేకపోతున్నామన్నారు. ముఖ్యంగా యువత చైతన్యవంతులై హక్కుల సాధన కోసం కృషి చేయాలన్నారు . బ్రిటిష్ కాలంలోనే కులగణన జరిగిందని, వారి పరిపాలన సౌల భ్యం కోసం, దేశ పరిస్థితులను అర్థం చేసుకోవ డానికి కులగణన చేపట్టారన్నారు. బ్రిటిష్ వారు అగ్రవర్ణాలకు ఆగ్రహం కలిగించకుండా పరిపాల న సాగించారన్నారు. భారత దేశంలో ఉన్నన్ని అసమానతలు ప్రపంచంలో ఎక్కడా లేదన్నారు. అందరికీ సమానమైన హక్కులు లేవని, హక్కు లను పరిమితం చేశారన్నారు. దళితులు ఇప్ప టికీ వివక్షకు గురవుతూనే ఉన్నారు అన్నారు. క్లాస్ -4 ఉద్యోగాలకే ఎస్సీ ఎస్టీలు పరిమితం అవుతున్నారని, ఉన్న స్థాయి ఉద్యోగాలు పొందలేకపోతున్నారన్నారు. పెద్ద పెద్ద పొడవైన విగ్రహాలు పెట్టి సామాజిక న్యాయం చేస్తున్నామ ని అపోహలు సృష్టిస్తున్నారన్నారు. సి.పి.ఎం నాయకులు, కార్పొరేటర్ గంగారావు మాట్లాడు తూ కులగణన వల్ల సామాజిక న్యాయం జరిగింది లేనిది తెలుసుకోవచ్చని, ఆర్థికంగా బలపడింది లేనిది కూడా తెలుస్తుంది అన్నారు. ప్రభుత్వ పాలనలో నష్టపోయిందెవరు, బాగుప డింది ఎవరో కూడా తేలుతుంది అన్నారు. బిజెపి, ఆర్ఎస్ఎస్ కులగణనను వ్యతిరేకిస్తు న్నాయని, దీనివల్ల వివాదాలు చలరేగుతాయ ని చెప్పడం ఆస్యాస్పదంగా ఉందన్నారు. మన ధర్మాన్ని బ్రాహ్మణ భావజాలం కొనసాగాలని బిజెపి కోరుకుంటుందన్నారు. ప్రభుత్వ రంగాల ను ప్రైవేటుపదం చేయడం పెద్ద కుట్రని,ప్రజల జీవన స్థితిగతులు ఇంకా దిగజారే విధంగా పథకాలు ప్రవేశపెడుతున్నారన్నారు. యువత మరింత చైతన్యవంతులై పాలకుల విధానాన్ని ఎండగట్టాలున్నారు. కాంగ్రెస్ సీనియర్ నాయ కులు వజ్జిపర్తి శ్రీనివాస్ మాట్లాడుతూ రాజ్యాంగ మే మనకు అన్ని విధాల రక్షణ కల్పిస్తుందని, బిజెపి పాలనలో రాజకీయ విధ్వంసం జరుగు తుందన్నారు. జనాభా ప్రాతిపదికన రావాల్సిన వాటా మనకు దక్కట్లేదన్నారు.కుల వివక్ష అసమానతలు లేకుండా చూడాల్సిన అవసరం ఉందన్నారు. అంబేద్కర్ మనకు అనేక హక్కు లు కల్పించారని వాటిని కాపాడుకోవాలని అన్నారు. రిజర్వేషన్ లేకపోతే మన పరిస్థితి మరి దారుణంగా ఉండేది అన్నారు. రిపబ్లిక్ పార్టీ ఆఫ్ ఇండియా ఉపాధ్యక్షులు బి కళ్యాణ్ రావు మాట్లాడుతూ కలిసికట్టుగా పోరాడాలి అన్నారు. అన్ని ప్రయత్నాలు చేస్తున్నారన్నారు. ప్రభుత్వం ఇస్తున్న పథకాలు రాజకీయ లబ్ధి కోసమే అన్నారు. దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు జే.వి ప్రభాకర్ మాట్లా డుతూ కుల గణన జరగాలన్నారు. దళితుల అభివృద్ధి కోసం అనేక కార్యక్రమాలు చేపడతా మన్నారు.డీహెచ్పిస్ జిల్లా అధ్యక్షుడు ఎస్ రాజులు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో కార్యదర్శి జి రాంబాబు, ఉపాధ్యక్షుడు కిరణ్ కుమార్, టీ కాంతారావు తదితరులు పాల్గొన్నా రు .

## ఇంత బాధ్యతారాహిత్యమా తమాషాలు చేస్తున్నారా



- ఘాట్ రోడ్డు పనులు పూర్తి కాకపోవడంపై గంటా అసంతృప్తి
- భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకూడదని ఆదేశం



**భీమిలి,పద్మనాభం, పెన్ పవర్ నవంబర్ 23** : అనంత పద్మనాభస్వామి దీపోత్సవ సమయాని కి ఘాట్ రోడ్డు, కలశ ప్రతిష్ఠ పనులు పూర్తి చేయలేకపోవడం పట్ల భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. లక్ష మందికి పైగా భక్తులు వచ్చే ఉత్సవం పట్ల ఇంత బాధ్యతారాహిత్యంగా ఉంటే ఎలా అని నిలదీ శారు. “తమాషాలు చేస్తున్నారా? చాతకాకపోతే మానేసి వెళ్లిపోండి. దీపోత్సవానికి నెలరోజులు ముందే ఘాట్ రోడ్డు పనులు పూర్తి చేస్తామని పుడింగుల్లాగా చెప్పారు. ఇప్పటికిప్పుడు తారు రోడ్డు వేస్తే బాగుంటుందా?” అని తీవ్ర స్వరంతో ప్రశ్నించారు. కాంట్రాక్టర్, అధికారుల మధ్య సమన్వయం లేకపోవడంతో అనుకున్న సమ యానికి పనులు పూర్తి కాలేదని, వచ్చే నెలలో ఘాట్ రోడ్డు, కలశ ప్రతిష్ఠ పూర్తి చేయాలని ఆదేశించారు. గ్రామీణ ప్రాంతాలకు చెందిన అతి పెద్ద పండుగకు వచ్చే ఏ ఒక్క భక్తుడికి అసౌక ర్యం కలగకూడదన్నారు. వేలాది గా వచ్చే వాహ నాలకు ఇబ్బంది కలుగకుండా ట్రాఫిక్ నియం త్రణ, పార్కింగ్ ఏర్పాట్లు పక్కాగా ఉండాలని సూచించారు. దీపాలు వెలిగించే తొలిమెట్టు దగ్గర ఎక్కువ రద్దీని దృష్టిలో ఉంచు కుని ఆ ప్రాంతంలో సాధ్యమైనంత ఎక్కువ ఖాళీ ప్రదేశా న్ని వదలాలని తెలిపారు. భరతనాట్యం, కోలా టం వంటి ప్రదర్శనలు ఏర్పాటు చేసి స్థానిక కళాకారులను ప్రోత్సహించాలని కోరారు. ప్రాథ మిక వైద్యం సహా అత్యవసరం కోసం అంబులె న్స్ లను సిద్ధం చేసుకోవాలని,భక్తులకు సేవలం దించేందుకు స్వచ్ఛంద సంస్థల సహకారం తీసుకోవాలని గంటా శ్రీనివాసరావు చెప్పారు. మహిళలు ఎక్కువగా పాల్గొనే ఉత్సవం కావ డంతో మహిళా పోలీసులను ఎక్కువ సంఖ్యలో ఉంచాలని, మహిళలకు టాయిలెట్లు ఏర్పాటు చేయాలన్నారు. ఫైర్ అధికారులు అప్రమత్తంగా ఉండాలని, పటిష్టమైన పబ్లిక్ అడ్రస్సింగ్ సిస్టం, హెల్ప్ లైన్లు సిద్ధం చేయాలని తెలిపారు. ఈ సందర్భంగా దీపోత్సవం పోస్టర్ ను గంటా విడుదల చేశారు.
ఈ కార్యక్రమంలో ఆర్డీఓ సంగీత్ మాథుర్, నార్త్ ఏసీపీ అప్పలరాజు, ఈపీడీసీఎల్ డీఈ పోలాకి శ్రీనివాస్, ఎం.పి.డి.ఓ. ఎం.విజయ్ కుమార్, సింహాచలం దేవస్థానం ఏఈఓ రాజేంద్రకుమార్, ఏఈ రాంబాబు, పద్మనాభస్వామి దేవస్థానం ఈఓ నానాజీ, కూటమి నాయకులు కోరాడ రమణ, కె.దామోదరరావు, కాళ్ల నగేష్ కుమార్, కె.రామానాయుడు, శాఖారి శ్రీనివాస్, లీలావతి తదితరులు పాల్గొన్నారు. అంతకుముందు ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అనంత పద్మనా భస్వామి వారిని దర్శించుకున్నారు.

## 10 కోట్ల రూపాయలతో పార్కు నిర్మాణం

- విశాఖ తలమానికంగా పార్కు రూపకల్పన
- టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు :పల్లా





**గాజువాక :పెన్ పవర్, నవంబర్ 23:**జీవీఎంసీ 76వ వార్డు హౌసింగ్ బోర్డ్ కాలనీలో సుమారు 10 కోట్ల రూపాయలతో పార్కు నిర్మాణ పనులు జోరుగా సాగుతున్నాయి. వార్డు కార్పొరేటర్ గంధం శ్రీనివాసరావు ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ
పార్కు నిర్మాణ పనుల్లో భాగంగా పార్కులో గ్రీనరీ ని అభివృద్ధి చేసేందుకు కె.వి.ఆర్ రిజర్వాయర్ నుండి హౌసింగ్ బోర్డ్ కాలనీ పార్క్ వరకు సుమారు రూ.2కోట్లు తో నూతనంగా వాటర్ లైన్ ఏర్పాటు కు టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు, స్థానిక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు శనివారం శంకు స్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కె.వి.ఆర్ వద్ద ఫిల్టర్ వదిన వాటర్ వరదాగా కాలువల ద్వారా సముద్రంలో కలిసిపోతుందని ఆ వాటర్ ను వృధా చేయకుండా పార్కులో మొక్కలకు ఉపయోగపడే విధంగా పార్క్ వరకు పైప్ లైన్ వేసి పార్కు అభివృద్ధికి ఉపయోగపడే విధంగా పైప్ లైన్ ఏర్పాటు చేయడం అభినందనీయం అని అన్నారు. సుమారు ఐదున్నర ఎకరాలలో ఈ పార్కు నిర్మాణ పనులు జరుగుతున్నాయని పిల్లలకు, యువకులకు, పెద్దలకు, వృద్ధులకు అన్ని విధాల ఉపయోగపడే విధంగా ఈ పార్కు లో అన్ని సదుపాయాలు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఓపెన్ జిమ్, షటిల్ కాక్, బాక్స్ క్రికెట్, స్కేటింగ్ వంటివి ప్రధానంగా యువతను ఎంతగానో ఆకర్షిస్తాయని తెలిపారు. వార్డు కార్పొరేటర్ గంధం శ్రీనివాసరావు మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో పార్క్ నిర్మాణం పనులు జరగకుండా నిలిపివేశారని అన్నారు. సంక్రాంతి కల్లా ప్రారంభోత్సవానికి సిద్ధమయ్యేలా త్వరితగతిన పనులు పూర్తవుతాయని, దాదాపుగా 70 శాతం పనులు పూర్తయ్యాయని ఆయన తెలిపారు. కార్యక్రమంలో వార్డ్ ప్రెసిడెంట్ బాశెట్టి అప్పారావు, సెక్రటరీ తాటికొండ సుదర్శన్, కూన వెంకట్రావు, వి ఎస్ ఆర్ ప్రసాద్, రాజా, జిత్తుక రాజు, పీత రమణ, బొడ్డు సత్య రావు, పంచదార్ల ఉగ్రం, లక్ష్మీ, నాగు తదితరులు పాల్గొన్నారు

## చినమేరంగి కొట లో శత్రుచర్ల విజయరామరాజు ను మర్యాద పూర్వకంగా కలిసిన కురుపాం ఎమ్మెల్యే,ప్రభుత్వ విప్ తోయక జగదేశ్వరి..

- కురుపాం వైరిచర్ల కోట లో ఎమ్మెల్యే , ప్రభుత్వ విప్ జగదేశ్వరీ కు ఘనంగా సన్మానం చేసిన టీడీపీ రాష్ట్ర కార్యదర్శి వైరిచర్ల విరేష్ దేవ్,నాయకులు...





**కురుపాం/జియ్యమ్మవలస, పెన్ పవర్ (నవంబర్ -23)**
కురుపాం నియోజకవర్గం ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి శనివారం నాడు చినమేరంగి శత్రుచర్ల కోటలో మాజీ మంత్రి తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు శత్రుచర్ల విజయరామరాజును మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శత్రుచర్ల విజయరామరాజు ప్రభుత్వ విప్ గా నియమింపబడినందుకు జగదీశ్వరి కి అభినందనలు తెలియజేశారు. కురుపాం నియోజకవర్గం అభివృద్ధికి కృషి చేయాలని శత్రుచర్ల కోరారు.
కురుపాం వైరిచర్ల కోట లో ఎమ్మెల్యే కు ఘన స్వాగతం, సన్మానం....
:టిడిపి ప్రభుత్వ విప్ గా నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎమ్మెల్యే జగదీశ్వరి కి టిడిపి రాష్ట్ర కార్యదర్శి వీరేష్ దేవ్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించి జ్ఞాపికను అందచేశారు.
ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు దత్తి లక్ష్మణ రావు, ట్రై కర్ కార్పొరేషన్ డైరెక్టర్ పువ్వల లావణ్య, కురుపాం నియోజకవర్గం పరిధిలో గల ఐదు మండలాల తెలుగుదేశం జనసేన బిజెపి పార్టీల రాష్ట్ర జిల్లా నియోజకవర్గ మండల స్థాయి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# నకిలీ కాల్స్ ను, వీడియోకాల్స్ నమ్మి, సైబరు మోసాలకు గురికావద్దు





- కొరియర్ పేరుతో వచ్చే ఫోన్ కాల్స్ పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి
- ఇంటర్నేషనల్ కొరియర్స్ పేరుతో వచ్చే ఫోన్ కాల్స్ పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని
- బ్యాంక్ వివరాలు, ఓ.టీ.పి, వ్యక్తిగత సమాచా రం ఎట్టి పరిస్థితుల్లోనూ ఇతరులకు చెప్పవద్దు
- విజయనగరం జిల్లా ఎస్పీ వకుల్ జిందల్

**విజయనగరం క్రైమ్ బ్యూరో, పెన్ పవర్, నవంబర్ 23 :**సైబర్ నేరాల్లో ఎవరైనా నగదును పోగొట్టు కొన్నట్లయితే 1930 కు లేదా నేషనల్ సైబరు క్రైంపోర్టల్ సైబర్ క్రైమ్ డాట్ గవర్నమెంట్. ఇన్ కు రిపోర్టు చేయాలనీ'ఇంటర్నేషనల్ కొరియర్ స్కామ్' పై వచ్చే ఫోను కాల్స్ పట్ల ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని కోరుతూ జిల్లా పోలీసు శాఖ ప్రత్యేకంగా రూపొందించిన పోస్టర్లు, వీడి యోను జిల్లా ఎస్పీ వకుల్ జిందల్, ఐపిఎస్ అక్టోబరు 23న జిల్లా పోలీసు కార్యాలయంలో ఆవిష్కరించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ మాట్లాడుతూ - ఇంటర్నేషనల్ కొరియర్ పేరుతో సైబరు మోసగాళ్ళు ప్రజలకు ఫోన్ కాల్స్, వీడియో కాల్స్ చేసి, మోసాలకు పాల్పడుతున్నారని, ఇటువంటి వారి పట్ల ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ పిలుపు నిచ్చారు. ఈ తరహా కాల్స్, వాట్సాప్ కాల్స్, వీడియో కాల్స్ మరియు లింక్స్ తో సైబరు మోసగాళ్ళు ప్రజల కు ఉచ్చు వేస్తూ, వారిని భయపెట్టి, వారి నుండి డబ్బులు వసూలు చేస్తున్నారన్నారు. సైబరు మోసగాళ్ళు ప్రజల మొబైల్స్ కు ఫోను చేసి తాము ఇంటర్నేషనల్ కొరియర్స్ నుండి మాట్లా డుతున్నామని, మన చిరునామా, ఆధార్ నంబరు, ఫోను నంబరు వంటి కొంత సమాచా రాన్ని ముందుగా తెలిపి, మన పేరుతో బుక్కు చేసిన కొరియర్ పార్శిల్ నిషేధిత మాదక ద్రవ్యా లు, అక్రమ వస్తువులు, ఫేక్ పాస్పోర్టు, బంగారం బిస్కెట్లు వంటివి ఉన్నాయని గుర్తించినట్లు, మాదక ద్రవ్యాలను ఇతర దేశాలకు పంపుతు న్నారని నిర్ధారణ అయ్యిందని, కేసు కూడా నమోదయ్యిందని, విచారణ నిమిత్తం తాము సూచించిన సుదూర ప్రాంతానికి దర్యాప్తు నిమిత్తం రావాల్సి ఉంటుందని, భయభ్రాంతు లకు గురిచేస్తారని జిల్లా ఎస్పీ తెలిపారు. అంతేకాకుండా, సదరు మోసగాళ్ళు ఈ కేసు దర్యాప్తు చేస్తున్న సిబిఐ లేదా టాస్క్ ఫోర్స్ లేదా ప్రత్యేక ఏజన్సీకి చెందిన పోలీసు అధికా రులతో మాట్లాడాలని తెలిపి, వేరే వ్యక్తులకు ఫోను కనెక్ట్ చేస్తారని జిల్లా ఎస్పీ తెలిపారు. తరువాత సైబరు మోసగాళ్ళు తమను ఒక పోలీసు అధికారిగా లేదా సీబీఐ అధికారిగా లేదా ఒక ప్రత్యేక దర్యాప్తు సంస్థకు చెందిన వ్యక్తిగా పరిచయం చేసుకొంటూ, తన గుర్తింపు కార్డుగా నకిలీ ఐడి కార్డును పంపి, బుక్ చేసిన పార్సిల్లో మాదక ద్రవ్యాలు, అక్రమ వస్తువులు ఉన్నాయని, కేసు కూడా నమోదయ్యిందని, దర్యాప్తు నిమిత్తం తన వద్దకు రావాల్సి ఉంటుం దని భయపెడతారన్నారు. తాము రాలేని పరిస్థి తుల్లో ఉన్నామని చెబితే, ఆన్లైనులో కూడా దర్యాప్తుకు హాజరు కావచ్చునని, తమకు ఒక లింకు పంపుతున్నామని, వాటిపై క్లిక్ చేసి, స్కైప్ లో దర్యాప్తుకు హాజరుకావాలని లేదా తాము సూచించిన బ్యాంకు అకౌంట్ కు డబ్బు లు పంపాలని సూచిస్తారన్నారు. సైబరు మోస గాళ్ళ పంపిన లింకును క్లిక్చేస్తే, తమ బ్యాంకు సేవింగు ఖాతాల్లోని నగదు చోరీకి గురవుతుం దని జిల్లా ఎస్పీ తెలిపారు.ప్రజలందరూ ఇటు వంటి సైబరు మోసా లు పట్ల అప్రమత్తంగా ఉండాలని, ఇంటర్ నేషనల్ కొరియర్స్, ఫెడెక్స్, బ్లూడాట్ వంటి కొరియర్ సర్వీసులు, డిజిటల్ అరెస్టు, బిట్ కాయిన్ పేరుతో వచ్చే నకిలీ కాల్స్ ను, వీడియోకాల్స్ నమ్మి, సైబరు మోసాలకు గురికావద్దన్నారు. ఈ తరహా సైబరు మోసగాళ్ల కాల్స్ ను భయపడాల్సిన పని లేదని, ఇటువం టి కాల్స్ కు ప్రజలె వ్వరూ స్పందించవద్దని, ఆయా నంబర్లు నుండి వచ్చే కాల్స్ ను బ్లాక్ చేసి, సమాచారాన్ని స్థానిక పోలీసు స్టేషనుకు అందించాలన్నారు. సైబరు మోసగాళ్ళు వీడి యో కాల్ విచారణ అంటే భయపడవద్దని, విచారణ చేస్తున్నామని చెప్పే వ్యక్తుల వివరా లు, సమాచారాన్ని నిర్భయంగా అడిగి తెలుసు కోవాలని, విచారణ నిమిత్తం అవసరమైతే పోలీసు స్టేషనులోనే కలుద్దామని తెలపాలన్నా రు. మీ బ్యాంకు ఖాతా, పాస్పోర్టు, ఆధార్ కార్డు, మొబైల్స్ కు వచ్చే ఒ.టి.పి.లను ఎవ్వరికీ చెప్పవద్దన్నారు. ఈ తరహా నేరాల్లో ఎవరైనా నగదును పోగొట్టు కొన్నట్లయితే 1930 కు లేదా నేషనల్ సైబరు క్రైం పోర్టల్ సైబర్ క్రైమ్ గవర్న మెంట్. ఇన్ కు రిపోర్టు చేయాలని ప్రజలను జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ కోరారు. ప్రజలను అప్రమత్తం చేసే విధంగా వీడియో రూపకల్పన చేసిన 2వ పట్టణ సి.ఐ టి. శ్రీనివా సరావు, వీడియోగ్రాఫర్ జి.జగదీష్ ను జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ ప్రత్యేకంగా అభినందించి, ప్రశంసా పత్రాలను, జ్ఞాపికలను అందజేసారు.ఈ పోస్ట రు, వీడియో ఆవిష్కరణ కార్యక్రమంలో విజయ నగరం జిల్లా అదనపు ఎస్పీ అడ్మిన్ పి.సౌమ్యల త, ఎస్బీసి.ఐ ఎ.వి. లీలారావు, టి.ఆర్ చౌదరి, విజయనగరం 2 వ పట్టణ సి.ఐ టి.శ్రీనివాసరా వు మరియు సాంకేతిక సహాయాన్ని అందించిన బ్లర్ ఫోటో స్టూడియో వీడియోగ్రాఫర్ జి.జగదీష్ మరియు ఇతర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## స్వార్థపూరిత వ్యక్తుల ఉచ్చులో నిస్వార్థంగా నిజాయితీగా పనిచేసే జన సైనికులు ట్రాప్ లో పడవద్దు

- అరుకు పార్లమెంట్ జనసేన పార్టీ ఇంచార్జ్ డాక్టర్ వంపూరు గంగులయ్య



**స్టాఫ్ రిపోర్టర్,పాడేరు/గూడెం కొత్తవీధి,పెన్ పవర్,నవంబర్ 23:**జనసేన పార్టీ అభివృద్ధి కోసం, జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఆశయాలకు సిద్ధాంతాలకు అనుగుణంగా నిజాయితీగా నిస్వార్థంగా పనిచేసే జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు జన సైనికులు స్వార్థపూరిత వ్యక్తుల ఉచ్చులో పడవద్దు అని అన్నారు. శనివారం ఆయన మీడియాకు ఒక ప్రకటన విడుదల చేస్తూ పాడేరు నియోజకవర్గం లో జనసేన పార్టీలో ఉన్నటువంటి ఒకరిద్దరు రాజకీయ అజ్ఞానంతో పార్టీ తో సంబంధం లేకుండా కుళ్ళు కుతంత్రాలతో విషం నింపుకున్నటువంటి వ్యక్తులతో కలిసి పార్టీనీ డ్యామేజ్ చేయడానికి జరుగుతున్నటువంటి కుట్రలు ఈ రోజు నుండి కాదు ఆధినుంచి కూడా మనం చూస్తూనే వున్నాం. సహజంగానే ఏ రాజకీయ పార్టీ లో నైనా ఏ ఉద్యమంలోనైన ఏ వ్యవస్థలోనైన కుట్రలు,కుతంత్రాలు,వెన్నుపోట్లు అనేది సహజంగా జరుగుతూనే ఉంటుంది విశ్వసనీయత అనేది కోల్పోయిన పరిస్థితులు ఈ రోజున గిరిజన ప్రాంతంలో ఎందరినో చూస్తూనే వున్నాం.అలాంటి తరుణంలో జనసేన పార్టీని చాలెంజ్ గా తీసుకుని గిరిజన ప్రాంతాల్లో సంస్థగత నిర్మాణం చేస్తూ భవిష్యత్ రోజుల్లో జనసేన ఆధిపత్యమే మన అందరి లక్ష్యంగా నిర్మాణానికి మనమంతా అహర్నిశలు శ్రమించి రాజకీయ క్షేత్రంలో గిరిజన ప్రజల ముందు నిలబడ్డాం.ఇటువంటి సమయంలో జిసిసి డైరెక్టర్ పదవి నాకు కేటాయించిన కారణంగా అధి స్థాయికి తగ్గట్టుగా లేదు.పార్టీ నిర్మాణానికి దోహదపడేలా లేదు.కాబట్టి గౌరవప్రదంగా వుంటే బాగుంటుందనేటువంటి ఒత్తిడి అనేక రకాల వ్యక్తుల దగ్గర నుండి గిరిజన ప్రజల దగ్గరనుండి వివిధ సంఘాలనుండి వచ్చినటువంటి ఒత్తిడి దృష్ట్యా పార్టీకి ఎక్కడ నష్టం జరగని పద్ధతిలో ప్రజలు,క్యాడర్ యొక్క మనోభావాలను బహిర్గతం చేయడం జరిగింది. అయితే అవకాశవాదంతో స్వార్థపరులు తప్పుడు ఆలోచల విధానాలతో జనసేన పార్టీని ఇబ్బంది పెట్టాలని కుతంత్రం తో కూడిన ఆలోచనా అమలు చేసేదాంట్లో బాగంగా మనపై ప్రెస్ మీట్లు ద్వారా జరిగిన కుట్రలు కావచ్చు,అంతర్గతంగా జరుగుతున్నటువంటీ కుట్రలు కావచ్చు మనం చూస్తూనే ఉన్నాం. అయితే ఆ రకమైనటువంటి చర్చలు ఆరోగ్యకరంగా వుండాలి కాని కుతంత్రాలతో కూడుకున్న విధానాలు,పార్టీకి గానీ వ్యక్తిగతంగా కానీ పార్టీలో పనిచేస్తున్న అనేక మందిపై గానీ మంచిది కాదని ఈ సందర్భంగా మీ అందరికీ తెలియజేస్తున్నాను. కాబట్టి ఎవరెవరు ఏంటి? ఏ రకమైన ఆలోచన విధానం కలిగిఉన్నారు? అనేటటువంటి విషయాలు చాలావరకు బహిర్గతమైంది.అధి భవిష్యత్ రోజుల్లో దానికి సంబంధించి ఒక స్పష్టమైన ఆలోచన విధానంతో ముందుకెళ్లేవిధంగా మనకొక ఆలోచన కల్పించిన విషయం ఈ సందర్భంగా గుర్తుచేస్తూ..రానున్న రోజుల్లో పార్టీ నిర్మాణానికి, పార్టీ లో విశ్వసనీయతకు ఏమి చెయ్యాలో ఎలా చెయ్యాలో నేను జనసేన పార్టీ సిద్ధాంతాలకు లోబడి అధిష్ఠానం సూచనలతో ముందుకెళ్లేవిధంగా కార్యాచరణ చేస్తానని తెలియజేస్తున్నాను.కుతంత్రాలతో కూడుకున్న చెడు ప్రచారానికి మనస్సాక్షి తో మంచితనంతో ముందుకు సాగడానికి ఆలోచన చేస్తే ఏ వ్యక్తికైనా సమాజంలో గౌరవం పెరుగుతుంది. తద్వారా మేలుజరుగుతుందని గుర్తు చేస్తున్నాము.సోషల్ మీడియాలో లేదనుకుంటే స్వార్థపరులు ఆలోచన విధానంతో జరుగుతున్న చెడు ప్రచారానికి ఇంతటితో ముగింపు పలకాలని స్వార్థపూరిత వ్యక్తుల ఉచ్చులో నిస్వార్థంగా,నిజాయితీగా పని చేసే జనసైనికులు,నాయకులు ఆ ట్రాప్ లో వెళ్లొద్దని ఇందులో అనేకమంది మనసుకి గాయం కలిగినప్పటికీ రాజకీయాల్లో కుళ్ళు,కుతంత్రాలు, స్వార్థమనేది సహజంగానే నడుస్తుందనే సత్యాన్ని గ్రహించాలని ఇటువంటి విషయాలను సాధారణంగానే తీసుకుని ఇంతటితో ఈ చర్చలు ముగించాలని ఈ ప్రకటన ద్వారా తెలియజేస్తున్నాను.

## టీచర్ ఎమ్మెల్సీ ముసాయిదా ఓటర్ల జాబితాకు అర్హులైన వారి పేర్ల జాబితా ప్రకటన.

- అభ్యంతరాల స్వీకరణ ఆగస్టు 9వ తేదీ వరకు
- తహాశీల్దార్ టి.రామకృష్ణ



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, నవంబర్ 23:**ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ముసాయిదా ఓటర్ల జాబితాకు మొత్తం 135 మంది ఓటు నమోదుకు అర్హత గల ఉపాధ్యాయుల నుండి దరఖాస్తులు స్వీకరించామని తహశీల్దార్ రామకృష్ణ తెలిపారు.ఈ మేరకు శనివారం తహశీల్దార్ కార్యాలయంలో ఓటర్ల జాబితా కోసం దరఖాస్తు చేసుకున్న వారి పేర్లతో కూడిన జాబితాను ప్రకటించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల ఓటరు నమోదు కోసం దరఖాస్తు చేసుకున్న అర్హులైన ఉపాధ్యాయుల నుండి తీసుకున్న దరఖాస్తులను పరిశీలించి వివరాలను ఆన్లైన్లో నమోదు చేసి ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల ముసాయిదా ఓటర్ల జాబితా కోసం ప్రకటన రూపొందించామన్నారు. ముసాయిదా ఓటర్ల జాబితా పై దరఖాస్తుదారులకు నెలకొన్న అభ్యంతరాలను ఈనెల 23 తేదీ నుండి వచ్చేనెల 9వ తేదీ వరకు తహశీల్దార్ కార్యాలయంలో స్వీకరిస్తామని తహశీల్దార్ తెలిపారు.అలాగే కొత్తగా ఓటు నమోదుకు అవకాశం ఉన్నదని దరఖాస్తులు పెట్టుకోవాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ సీతారాం, సీనియర్ అసిస్టెంట్ చిన్నయ్య పడాల్ పాల్గొన్నారు.

## గురుకుల అవుట్సోర్సింగ్ అధ్యాపకులు ఉపాధ్యాయుల సమస్యలు ప్రభుత్వం పరిష్కరించాలి



- పాడేరు ఎమ్మెల్యే మత్స్యరాస విశ్వేశ్వర రాజు

**స్టాఫ్ రిపోర్టర్,పాడేరు/గూడెం కొత్తవీధి,పెన్ పవర్,నవంబర్ 23:** గురుకులాల్లో పని చేసే అధ్యాపకులు ఉపాధ్యాయుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని పాడేరు ఎమ్మెల్యే మత్స్యరాస విశ్వేశ్వర రాజు డిమాండ్ చేశారు.శనివారం పాడేరు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ క్యాంప్ కార్యాలయంలో మీడియా సమావేశంలో శాసన సభ్యులు మత్స్యరాస విశ్వేశ్వర రాజు మాట్లాడుతూ ఉమ్మడి విశాఖ జిల్లాలో ఉన్నటువంటి గురుకుల పాఠశాల మరియు కళాశాలల్లో పనిచేస్తున్న అవుట్సోర్సింగ్ ఉపాధ్యాయులు మరియు అధ్యాపకులు గా పనిచేస్తున్న ఉద్యోగులు గత ఎనిమిది రోజులుగా ఐటీడీఏ లో చేపడుతున్న నిరాహారదీక్షకు కనీసం ప్రభుత్వం స్పందించడం లేదని ఎమ్మెల్యే మండిపడ్డారు.ఉమ్మడి విశాఖపట్నం జిల్లాలో తొమ్మిది గిరిజన గురుకుల పాఠశాలలు మరియు ఎనిమిది గిరిజన గురుకుల కళాశాలలు ఉండగా మొత్తం 4000 మంది విద్యార్థులు ఉన్నారు. గత వారం రోజులుగా ఉపాధ్యాయులు వారియొక్క డిమాండ్ లపై చేస్తున్నా రీలే నిరాహార దీక్షలు చేపట్టడం ద్వారా విద్యార్థులకు విద్యబోధనలు లేకపోవడంతో చదువుకి దూరం అవుతున్నారు. కావున ప్రభుత్వం ఉపాధ్యాయులు చేపడుతున్న న్యాయపరమైన డిమాండ్స్ లకు ప్రభుత్వం చొరవతీసుకుని వారి యొక్క సమస్యలు పరిష్కరించి విద్యార్థులకు విద్యను అందించే విధంగా చొరవ తీసుకోవాలని ప్రభుత్వనికి కోరారు.అవుట్సోర్సింగ్ ఉపాధ్యాయులు అందరికీ కాంట్రాక్ట్ ఉపాధ్యాయులుగా తీసుకుని వారికి ఉద్యోగ భద్రత కల్పించాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు.

## కించూరు సర్పంచును పరామర్శించిన ఎమ్మెల్యే ఎం.విశ్వేశ్వర రాజు



**స్టాఫ్ రిపోర్టర్,పాడేరు/గూడెం కొత్తవీధి,పెన్ పవర్,నవంబర్ 23:**అనారోగ్యంతో ఉండి ప్రస్తుతం పాడేరు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న పాడేరు మండలం కించూరు పంచాయతీ సర్పంచ్ వంతల రాంబాబును పాడేరు ఎమ్మెల్యే,అల్లూరి సీతారామరాజు జిల్లా వైసీపీ అధ్యక్షులు మత్స్యరాస విశ్వేశ్వర రాజు ఆసుపత్రికి వెళ్లి పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. వైద్యులతో మాట్లాడి మెరుగైన వైద్యం అందించాలని కోరారు. సర్పంచ్ వంతల రాంబాబు త్వరగా కోలుకోవాలని పంచాయతీ ప్రజలకు అందుబాటులో ఉండాలి అని కోరారు.

## పర్యాటక ప్రదేశాలను సుందరం ఉంచాలి:-ప్రాజెక్టు అధికారి అభిషేక్




**చింతపల్లి పెన్ పవర్ నవంబర్ 23 :-**పాడేరు ఐటీడీఏ పరిధిలో పర్యాటకులను విపరీతంగా ఆకర్షిస్తున్న సుందర ప్రదేశాలను, జలపాతాలను పరిశుభ్ర%శీ%గా సమర్థవంతంగా నిర్వహించడానికి, స్థానిక సంస్థల ఉద్యోగులు ప్రత్యేక శ్రద్ధ కనబరచాలని ప్రోజెక్ట్ అధికారి శ్రీ వి.అభిషేక్ అధికారులను ఆదేశించారు. శనివారం ఉదయం డివిజనల్ పంచాయతీ అధికారి పి ఎస్ కుమార్ తదితరులతో ఆయన సమీక్ష నిర్వహించారు. అనంతగిరి,అరకు, డుంబ్రిగూడ, పాడేరు మరియు చింతపల్లి మండలాల పరిధిలోని ప్రముఖ పర్యాటక ప్రదేశాలలో పారిశుధ్య నిర్వహణ,పార్కింగ్ సౌకర్యం తదితర అంశాలపై ఉద్యోగులకు ఆదేశాలు ఇచ్చారు. టూరిజం సీజన్ ముగిసే వరకు అదనపు పారిశుధ్య సిబ్బందిని నియమించుకోవాలని, ప్లాస్టిక్ వ్యర్థాలను ఎప్పటికప్పుడు తొలగించాలని, వారంతాలలో రద్దీ దృష్ట్యా పారిశుధ్య నిర్వహణకు సిబ్బందిని షిఫ్ట్ విధానంలో ఏర్పాటు చేయాలని, పర్యాటక ప్రదేశాలలో డస్ట్ బిన్స్ ఏర్పాటు చేయాలని యం.పి.డి.ఓ లను మరియు పంచాయతీరాజ్ విస్తరణాధికారులను ఆదేశించారు.పర్యాటక ప్రదేశాలలో దశలవారీగా ప్లాస్టిక్ నియంత్రణ అమలుచేయడానికి వందన వికాస్ కేంద్రాలు ద్వారా రూపొందిస్తున్న ప్రత్యామ్నాయ ఉత్పత్తులను ప్రోత్సహించాలని పర్యాటకులకు సూచించారు.చిలకలగెడ్డ, వంట్లమామిడి మరియు డౌనూరు తదితర ప్రదేశాలలో వందన వికాస కేంద్రాల ఉత్పత్తులతో స్టాల్స్ నిర్వహించాలని డి.ఆర్.డి,ఏ ప్రాజెక్టు అధికారిని ఆదేశించారు.పర్యాటక ప్రదేశాలను ఆహ్లాదకరంగా ఉంచడానికి,పర్యావరణాన్ని కాపాడటానికి పర్యాటకులు కూడా సహకరించాలని ఆయన సూచించారు.
ప్రాజెక్టు అధికారి ఆదేశాలతో యుద్ధప్రాతిపదికన ,అన్ని పర్యాటక ప్రదేశాలలో డస్ట్ బిన్స్ ఏర్పాటు చేసారు. పారిశుధ్య కార్యక్రమాలను ముమ్మరం చేశారు.



# పోలీసు సిబ్బంది సమస్యలు పరిష్కరించేందుకు..





● పోలీస్ గ్రీవెన్స్ డే నిర్వహించిన జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ఐపీఎస్

**అనకాపల్లి, పెన్ పవర్, నవంబరు 23 :** పోలీసు సిబ్బంది సమస్యలు పరిష్కరించేందుకు "పోలీస్ గ్రీవెన్స్ డే" జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ఐపీఎస్ నిర్వహిస్తున్నారు. అనకాపల్లి, జిల్లా పోలీసుశాఖలో వివిధ హోదాల్లో పని చేస్తున్న పోలీసు అధికారులు, సిబ్బంది సమస్యల పరిష్కారానికి జిల్లా ఎస్పీ తన కార్యాలయంలో "పోలీస్ గ్రీవెన్స్ డే" నిర్వహించి, సిబ్బంది నుండి విజ్ఞాపనలు స్వీకరించి, పరిష్కారానికి చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీసు సిబ్బంది సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని, పోలీసు సంక్షేమానికి ప్రాధాన్యత కల్పిస్తానన్నారు. "పోలీస్ గ్రీవెన్స్ డే" నిర్వహించుటలో భాగంగా సిబ్బంది వ్యక్తిగత, వృత్తిపరమైన, శాఖాపరమైన సమస్యలను తెలుసుకొని, వారి నుండి విజ్ఞాపనలు స్వీకరించారు. వాటి పరిష్కారానికి సానుకూలంగా స్పందించి, అర్హమైన సమస్యలను వెంటనే పరిష్కరించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

## ఏపీ టూరిజం డైరెక్టర్ కిల్లు రమేష్ నాయుడు సన్మానించిన కూటమి నేతలు



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, నవంబర్ 23:** గూడెం కొత్త వీధి మండల కేంద్రానికి శనివారం విచ్చేసిన ఏపీ టూరిజం డైరెక్టర్ కిల్లు రమేష్ నాయుడును స్థానిక బిజెపి ఎంపీటీసీ రీమెల రాజేశ్వరి ఆధ్వర్యంలో పలువురు బిజెపి నాయకులు, తెలుగుదేశం పార్టీ నాయకులు పుష్పగుచ్చం ఇచ్చి అనంతరం దుస్సాలువ కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా రమేష్ నాయుడు మాట్లాడుతూ మండలంలోని దోను గుమ్మల జలపాతం అభివృద్ధికి అన్ని విధాలా కృషి చేస్తామని అన్నారు. గూడెం కొత్త వీధి స్థానిక రామాలయం వద్ద నిర్వహించిన ఈ కార్యక్రమంలో బిజెపి అధ్యక్షులు వనపల జోగిరాజు, బిజెపి నాయకులు రాము రేమలపాల్, జనసేన పార్టీ నాయకులు సిద్ధార్థ మార్క్, తెలుగుదేశం పార్టీ నాయకులు కొర్ర బలరాం, ముక్కలి మహేష్,దేవరపల్లి సర్పంచ్ బుజ్జిబాబు, నాయకులు మొట్టడం రామకృష్ణ, ముక్కలి కళ్యాణి,గొర్లె కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ఎంత త్వరగా ఇల్లులు నిర్మిస్తే అంతే వేగంగా బిల్లులు చెల్లింపు

హౌసింగ్ డిఈఈ వి.రాజుబాబు





**ముంచంగిపుట్టు, పెన్ పవర్, నవంబర్ 23.** అల్లూరి జిల్లా, ముంచంగిపుట్టు మండలంలోని పీఎం జన్ మన్ పథకం గృహ లబ్దిదారులందరూ ఎంత త్వరగా ఇల్లులు నిర్మిస్తే అంతే వేగంగా బిల్లులు చెల్లింపులు ఉంటాయని అల్లూరి సీతారామరాజు జిల్లా డిఈఈ వి.రాజుబాబు గృహ లబ్దిదారులతో అన్నారు. శనివారం మండలంలో గల జర్జుల పంచాయితీ, సింధిపుట్టు గ్రామంలో పివిటిజి గిరిజనులకు పీఎం జన్ మన్ ఇల్లు గ్రౌండింగ్ మేళాలో భాగంగా హౌసింగ్ ఎఈ సిహెచ్ క్రిష్ణరావుతో కలిసి ఆయన పాల్గొని ఇల్లు గ్రాండింగ్ మేళాను ప్రారంభించారు. పీఎం జన్మన్ పథకంపై లబ్దిదారులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డిఈఈ వి.రాజుబాబు మాట్లాడుతూ.. మండలంలో పీఎం జన్మన్ గృహాల లబ్దిదారులు ఇల్లు నిర్మాణంలో ఎటువంటి జాప్యం లేకుండా వేగవంతంగా ఇల్లులు నిర్మించుకోవాలని, అప్పుడే బిల్లులు సైతం సకాలంలో పడతాయని అన్నారు. ఎంత త్వరగా ఇల్లును నిర్మిస్తే అంతే వేగంగా బిల్లులు సైతం అందుతాయన్నారు. ఇప్పటికే కొంతమంది లబ్దిదారులకు బిల్లులు వారి బ్యాంకు ఖాతాల్లో జమ అవుతున్నాయని అన్నారు. ఇకపై ఇళ్ల నిర్మాణం వేగవంతం చేయాలని, లేకపోతే ఇలుల్లు రద్దవుతాయని, ఈ అవకాశాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ సిబ్బంది తదితరులు పాల్గోన్నారు.

## ప్లాస్టిక్ కవర్ల నిషేధంపై సఫర్ల సంతలో ప్రచారం







**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, నవంబర్ 23:** జిల్లా కలెక్టర్ ఐటీడీఏ పీవో ఆదేశాల మేరకు డిసెంబర్ 1వ తారీకు నుండి ప్లాస్టిక్ కవర్ల నిషేధం అమలు చేస్తున్నట్లు గాలికొండ పంచాయితీ సర్పంచ్ మరియు ఎంపీటీసీ బుజ్జి బాబు,అంపురంగి బుజ్జి బాబు లు తెలిపారు. శనివారం సఫర్ల సంతలో ప్లాస్టిక్ చేతి సంచుల నిషేధంపై సచివాలయం సిబ్బందితో కలిసిప్రచారం నిర్వహించారు. అలాగే సపర్ల లో దుకాణాలకు ప్లాస్టిక్ కవర్లు విక్రయించరాదు అని, ప్లాస్టిక్ కవర్లను నిషేధించాలని నోటీసులు ఇవ్వటం జరిగింది. వ్యాపారులు ప్లాస్టిక్ కవర్ల వినియోగాన్ని తగ్గించేలా కృషి చేయాలని దుకాణ యజమానులు వ్యాపారులు ప్లాస్టిక్ కవర్లు వినియోగించ రాదు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఎంపీటీసీ బుజ్జి బాబు, అంపురంగి బుజ్జిబాబు, సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అధానీతో ప్రభుత్వా ఒప్పందాలు రద్దు చేయాలి.




ఆదివాసి గిరిజన సంఘం.

**అరకులోయ పెన్ పవర్ 23:** ఏజెన్సీ ప్రాంతంలో గత వైసిపి ప్రభుత్వం అధానికి మధ్య హైడ్రో పవర్ ప్రాజెక్ట్ ఒప్పందాలు రద్దు చేయాలని గిరిజన సంఘం డిమాండ్ చేశారు. గత రాష్ట్ర ప్రభుత్వం పాడేరు ఏజెన్సీలో ఎర్రవరం,పెధకోట, చిట్టంపాడు,గుజ్జెలీ ప్రాంతంలో సుమారు 5500 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి కోసం హైడ్రో పవర్ ప్రాజెక్ట్ ఏర్పాటు చేస్తామని అప్పటి రాష్ట్ర క్యాబినెట్ 2022 డిసెంబర్ 13 నిర్ణయించిందని. 4 ప్రాజెక్ట్ లో 8 ద్యములు నిర్మాణం ద్వార 94 గ్రామంలో 15 వేల మంది ఆదివాసులు నిర్వాసితులు అవుతున్నారని 20 వేల ఎకరాల భూములు,అడవులు మునిగి పోతుందని. అడవులు,అటవీ సంపద అటవీ ఉత్పత్తులు జలసమాధి అయ్యి గిరిజనులు జీవనం సర్వ నశం అవుతుందని. గిరిజన గ్రామ సభలు ఆమోదం లేకుండా,అటవీ హక్కులు, 1/70 చట్టం ఉల్లంఘించి అప్పటి రాష్ట్ర వైసిపి ప్రభుత్వం అధానితో హైడ్రో పవర్ ప్రాజెక్ట్ ఒప్పందం కూటమి ప్రభుత్వం రద్దు చేయాలని డిమాండ్ చేశారు. విద్యుత్ ఒప్పందాల్లో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రములోని అధికారులకు అదాని సంస్థ 1700 కోట్లకు పైగా అధికారులకు లంచాలు ఎరవేసి చీకటి ఒప్పందానికి పాల్పడినట్లు బయట పడిందని. అదానీ హైడ్రో పవర్ ప్రాజెక్ట్ ఒప్పందం ప్రభుత్వం రద్దు చేయాలని ఆదివాసీ గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కిల్లోసురేంద్ర డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అల్లూరి జిల్లా కార్యదర్శి పి. బలదేవ్,మండల అధ్యక్షులు జి. బుజ్జిబాబు,మండల నాయకులు పీ. రామన్న పాల్గొన్నారు.

## అంగరంగ వైభముగా స్వామివారి నిత్య కల్యాణం





**సింహాచలం, పెన్ పవర్, నవంబరు 23 :** దేశంలోని ప్రముఖ పుణ్యక్షేత్రముగా విరాజిల్లుతున్న సింహాచలం శ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామి వారి నిత్య కల్యాణం అత్యంత వైభవంగా జరిగింది. ఆర్జిత సేవల్లో భాగంగా అర్చక స్వాములు ఉత్సవమూర్తి గోవిందరాజస్వామిని ఉభయ దేవేరులతో మండ పంలో అధిష్టింపజేశారు. నిత్య కళ్యాణములో పాల్గొన్న భక్తుల, గోత్రనామా లతో సంకల్పం చెప్పి పాంచరాత్రాగమశాస్త్రం విధానంలో విశ్వక్సేనారాధన, పుణ్యాహవచనాలతో కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. కంకణధారణ, నూతన యజ్ఞోపవీత సమర్పణ, జీలకర్ర, బెల్లం, మాంగళ్య ధారణ, తలంబ్రాల ప్రక్రియలను కమనీయంగా జరిపించారు. మంత్రపుష్పం, మంగళాశాసనాల తర్వాత భక్తులకు వేదాశీర్వచనాలు, శేషవస్త్రాలు, స్వామివారి ప్రసాదాలను అందజేశారు.



అనంతరముస్వామివారి అంతరాలయ దర్శనం కల్పించారు.

## అక్రమంగా గోవుల రవాణా,

గోవుల రవాణాలో ప్రమేయం ఉన్న మరో ముగ్గురి పై కేసు నమోదు



**విజయనగరం , క్రైమ్ బ్యూరో, పెన్ పవర్, నవంబర్ 23 :** విజయనగరం జిల్లా నుంచి తుని పట్టణానికి అక్రమంగా రవాణా చేస్తున్న గోవులను శనివా రం పోలీసులు పట్టుకున్నారు, వివరాలు ఈలా ఉన్నాయి విజయనగరం నుంచి తుని పట్టణా నికి అక్రమంగా గోవులను తరలిస్తున్న రెండు వాహనాలను స్వాధీనం చేసుకున్నట్లు నక్కపల్లి ఎస్సై సన్నిబాబు తెలిపారు. ముందుగా అంది న సమాచారం మేరకు నక్కపల్లి మండలం వేంపాడు టోల్ ప్లాజా వద్ద వాహనాలను ఆపి తనిఖీ చేయగా 46 పశువులు రవాణా చేస్తున్న ట్లు గుర్తించామన్నారు. వాహనాల డ్రైవర్లు ఇద్దరితో పాటు గోవుల రవాణాలో ప్రమేయం ఉన్న మరో ముగ్గురి పై కేసు నమోదు చేసామ న్నారు.

## చింతపల్లి డిగ్రీ కళాశాల ఆవరణలో ఫుడ్ క్యాంటీన్ కోసం ఆహ్వానం :- ప్రిన్సిపల్ డాక్టర్ విజయభారతి




**చింతపల్లి పెన్ పవర్ నవంబర్ 23:-** స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల చింతపల్లి . ఆవరణలో క్యాంటీన్ నిర్వహించుటకు. దరఖాస్తు ఆహ్వానించడం జరుగుతుందని. డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపల్ డాక్టర్. విజయభారతి తెలియజేశారు. గిరిజన నిరుద్యోగులకు మొదటి ప్రాధాన్యత, మరియు హోటల్ అనుభవం ఉన్నవారు ఇతరులకు ఇవ్వడం జరుగుతుందని తెలియజేశారు., మా డిగ్రీ కళాశాల క్యాంటీన్ లో రుచికరంగా ఉండాలి,ఉదయం టిఫిన్, టీ నుండి అన్ని రకాల తిను బండారాలు చేసుకొని అమ్ముకునే అవకాశం ఉంది దీనివల్ల స్టాప్ కి మరియు విద్యార్థిని విద్యార్థులకు అలాగే స్థానికులకు అందరికీ ఉపయోగపడుతుందని ఒక ప్రకటనలు తెలియజేశారు.

## సనాతన ధర్మమే ఒక శాస్త్రీయత



**పెన్ పవర్ నవంబర్ 23:-** సనాతన ధర్మమే ఒక శాస్త్రీయత అని మన పూర్వీకులు ఆచరించి మనకు నేర్పిన విధానమే సనాతన ధర్మమని అన్నారు

నెల్లూరు జిల్లా నర్రవాడ శ్రీ వెంగమాంబ పేరంటాలు దేవస్థాన కళ్యాణ మండపంలో సమరసత సేవా ఫౌండేషన్ నెల్లూరు మరియు ప్రకాశం జిల్లాల మహిళా కన్వీనర్ శిక్షణ రెండవ రోజు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన దుత్తలూరు ఎస్సై ఆదిలక్ష్మిమాట్లాడుతూ ఎటువంటి సాంకేతికత మరియు పరికరాలు,యంత్రాలు లేని రోజుల్లో సారంగాలు, దేవాలయం గోపుర కళా నైపుణ్యం,దేవి దేవతల విగ్రహాల అకృతి ఇంత గొప్ప శాస్త్రీయత మనకు మన పూర్వీకులు అందించిన వరం అని,ప్రతి ఒక్కరూ ధర్మాన్ని పాటిస్తూ కుటుంబ సభ్యులకు,సమాజానికి అవగాహన చేయాలని,కట్టు,బొట్టు మన సాంప్రదాయం అని వాటి విశిష్టత తెలియచేశారు

జోనల్ ధర్మప్రచారక్ వెంగల్ రెడ్డి మాట్లాడుతూ దేవాలయ కేంద్రంగా వారం వారం భజన,పౌర్ణమికి సామూహికహారతి,రెండవ శనివారం సత్సంగము,ఏకాదశికి నగర సంకీర్తన,నెలకు ఒకసారిగ్రామ ధార్మిక సమితి సమావేశాలు జరుపుకోవాలని గుర్తు చేశారు ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా సమన్వయ ప్రముఖ్ కోటంరెడ్డి రాఘవరెడ్డి,జిల్లా సహ కన్వీనర్పోలిశెట్టి బ్రహ్మయ్య,మేకపాటి మాల్యాద్రి, మాలేపాటి మల్లికార్జున నాయుడు

## అనుకున్నదొకటైతే... జరుగుతున్నది మరొకటి..?

ఎన్ హెచ్516ఇ రోడ్డు పనుల నిర్మాణ తీరుపై స్థానికుల అసహనం

**కొయ్యూరు, పెన్ పవర్ నవంబర్ 23:** ఏజెన్సీ వాసుల్లో ఎన్నో ఆశలు రేపిన ఎన్ హెచ్ 516ఇ రోడ్డు నిర్మాణ తీరు స్థానికులను తీవ్ర అసంతృప్తికి గురిచేస్తోంది. దేవీపట్నం నుండి దాదాపు విజయనగరం వరకు నిర్మాణం అవుతున్న ఈ హైవే రోడ్డు, మండలంలోని కాకరపాడు నుండి చింతాలమ్మ తల్లి ఘాట్ మీదుగా కాట్రగడ్డ వరకు సాగుతుంది. హైవే రోడ్డు పనులు ప్రారంభం అవుతాయని తెలియగానే స్థానికుల్లో ఎంతో సంతోషం వ్యక్తం అయింది. తమ గ్రామాలకు చేరువలో హైవే రోడ్డు నిర్మాణం సాగుతుందని చెప్పుకొని మురిసిపోయిన సందర్భాలు ఉన్నాయి. తీరా రోడ్డు నిర్మాణం తీరు చూసి స్థానికులు అవాక్కవుతున్నారు. ఎక్కువ మలుపులతో, చెప్పుకోదగ్గ నాణ్యత ప్రమాణాలు లేకుండా, పాత రోడ్డునే వెడల్పు చేసినట్టు ఉందని ఎద్దేవా చేస్తున్నారు. చింతాలమ్మ ఘాట్ లో మలుపులు అన్ని తగ్గిపోయి, రోడ్డు స్ట్రైట్ గా వస్తుందని ఆశ పడ్డప్పటికీ, దాదాపు ఎక్కడి మలుపులు అక్కడే ఉంటూ, రోడ్డును వెడల్పు చేస్తుండటం స్థానికులను విస్మయానికి గురిచేస్తోంది. ఇదేనా మనం ఊహించుకున్న హైవే రోడ్డు అంటూ నవ్వలేక నవ్వుకుంటున్నారు. ఇదిలా ఉండగా రోడ్డు నిర్మాణ పనులలో ఇటువంటి ఇంజనీరింగ్ అధికారుల పర్యవేక్షణ లేదని, దీనితో పనుల్లో నాణ్యత తగ్గే ప్రమాదం ఉందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.

## శ్రీ స్వామివారిని దర్శించుకున్న..

- ఎంజీఎన్ఆర్జిఈఏ డిప్యూటీ సెక్రటరీ ఆశిష్ గుప్తా





**సింహాచలం, పెన్ పవర్, నవంబర్ 23 :** శ్రీ వరాహా లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం సింహాచలం, న్యూఢిల్లీ ఎంజీఎన్ఆర్జిఈఏ డిప్యూటీ సెక్రటరీ ఆశిష్ గుప్తా ఈయనతోపాటు ఐఎఫ్ఎస్ డైరెక్టర్ షణ్ముఖ్ కుమార్, పి ఆర్ మరియు ఆర్డి పివో కిరణ్ పాడి కుమార్, పిడి బిడబ్ల్యుఎంఏ ఆర్ పూర్ణిమాదేవి స్వామివారిని దర్శించుకున్నారు. వీరికి ఆలయ కార్య నిర్వహణ అధికారి వెంద్ర త్రినాథరావు వారి ఆదేశాల మేరకు ప్రోటోకాల్. ఏఈఓ వి. రాంబాబు పిఆర్ఓ నాయుడు సాదర స్వాగతం పలికి ఆలయ సహాయ కార్యనిర్వహణాధికారి ఎన్ ఆనంద్ కుమార్ ధ్వజస్తంభం వద్ద స్వాగతం పలికి ముందుగా కప్పస్తం ఆలింగనము తదుపరి స్వామి వారి దర్శనము అనంతరము వేద పండితులచే వేద ఆశీర్వచనం ఇచ్చి ప్రోటోకాల్ ఏఈఓ స్వామి వారి ప్రసాదాలను అందజేశారు.

## తెలుగుదేశం పార్టీ సభ్యత్వాలను వేగంగా చేయించండి

టిడిపి రాష్ట్ర కార్యదర్శి,ఏపీ టూరిజం డైరెక్టర్ కిల్లు వెంకట రమేష్ నాయుడు



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, నవంబర్ 23:**అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్తవీధి మండలంలోని తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చురుగ్గా చేయాలని రాష్ట్ర పర్యాటక శాఖ డైరెక్టర్ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి కిల్లు వెంకట రమేష్ నాయుడు కోరారు.గూడెం కొత్తవీధి మండలంలో తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని పర్యవేక్షించిన ఆయన మండలంలోని 16 గ్రామ పంచాయతీల్లో ఉన్న తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలుతో ఈ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించాలని 100 రూపాయలతో సభ్యత్వం తీసుకుంటే ఆ కుటుంబానికి 5 లక్షల రూపాయల ఇన్సూరెన్స్ సదుపాయం పార్టీ కల్పించడం జరుగుతుందని దీనిని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.100 రూపాయల సభ్యత్వం ద్వారా తెలుగుదేశం పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికి ఈ అవకాశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు,నారా లోకేష్ కల్పించారని దీనిని గ్రహించి తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు నాయకులు విస్తృతంగా ప్రచారం చేసి తెలుగుదేశం పార్టీ కార్యకర్తల సభ్యత్వాన్ని నమోదు చేయించాలని ప్రతి తెలుగుదేశం పార్టీ నాయకుడు పూర్తి బాధ్యతలు తీసుకొని సభ్యత్వ నమోదులో చురుకుగా పాల్గొనాలని ఆయన కోరారు.తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని పెద్ద స్థాయిలో చేపట్టే విధంగా పాడేరు నియోజకవర్గంలో అన్ని మండలాలలోనూ పర్యటించి తెలుగుదేశం పార్టీ నాయకులను పార్టీ క్యాడర్ ని సమైక్యపరిచి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టడం జరుగుతుందని రాష్ట్ర పర్యాటక శాఖ డైరెక్టర్ కిల్లు వెంకట రమేష్ నాయుడు అన్నారు.

# శ్రమదానంతో ఐదు కిలోమీటర్ల రహదారి నిర్మిస్తున్న గిరిజనులు





- జర్రేలాపాదోర్ నుండి డుండాగూడ మీదుగా జోడిగుమ్మ వరకు రహదారి నిర్మాణం
- 6 గ్రామాల గిరిజన ప్రజలు కలసి స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రహదారి నిర్మాణం చేపడుతున్న పరిస్థితి.
- ఆయా గ్రామాలలో 180 కుటుంబాలకు 600 పై జనభా
- ప్రభుత్వం తక్షణమే స్పందించాలని, రహదారి నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని విజ్ఞప్తి.

**ముంచంగిపుట్టు, పెన్ పవర్, నవంబర్ 23.** రహదారి నిర్మించాలని ప్రజాప్రతినిధులను, అధికారులను వేడుకున్న ఫలితం లేకపోయింది. రాష్ట్ర ప్రభుత్వం రహదారుల అభివృద్ధికి కోట్ల రూపాయలు వెచ్చిస్తున్న మారుమూల గ్రామాలకు సరైన రహదారి సౌకర్యం లేక ప్రజలు తీవ్ర అవస్థలు పడుతూనే ఉన్నారు. ఎవరో వస్తారని, ఏదో చేస్తారని ఎదురు చూడక ఆ గ్రామస్తులు సమిష్టిగా రాకపోకలకు వీలుగా రహదారి పనులు చేసుకుంటున్నారు. ఆరు గ్రామాల ప్రజలు కలిసి స్వచ్ఛందంగా ముందుకు వచ్చి సుమారు అయిదు కిలోమీటర్ల రహదారిని శ్రమదానంతో నిర్మాణం చేపడుతున్నారు. అడవి మార్గంలో రాళ్ల రప్పలు, చెట్లు, గుంతలు, పెద్దపెద్ద బండరాళ్ళు తొలగించి వారి శ్రమే ఆయుధంగా మలుచుకుంటూ ముందుకు దూసుకుపోతున్నారు. అల్లూరి జిల్లా, ముంచంగిపుట్టు మండలంలోని మారుమూల రంగాబయలు పంచాయితీ, జర్రెలపాదొర్ గ్రామం నుండి డుండగుడా మీదుగా జోడిగుమ్మ వరకు ఆయా గ్రామాలకు కలుపుతూ సుమారు 5 కిలోమీటర్ల రహదారిని 6 గ్రామాల గిరిజన ప్రజలు శ్రమదానంతో రహదారిని నిర్మించుకుంటున్నారు. ఈ సందర్భంగా శనివారం ఆయా గ్రామస్తులు వంతాల కళ్యాణ్, గోపాల్, కిల్లో దశరధి, లోబో పాత్రికేయులతో మాట్లాడుతూ.. జర్రెల పోదోర్ గ్రామం నుండి దుండగుడా మీదుగా డెంగ్ సిమ్లి, డెంగహం, నువ్వగూడ, బుడ్డపనస, గోబ్బోరిపడ, జోడిగుమ్మ వరకు 6 గ్రామాలకు రహదారి అనుసంధానం చేస్తూ శ్రమదానంతో రహదారి నిర్మాణం చేపడతామన్నారు. గత ప్రభుత్వ హాయంలో రంగబయలు నుండి జోడిగుమ్మ వరకు ప్రధాన రహదారి సౌకర్యం కల్పించరని, అయితే ఆరు గ్రామాల ప్రజలు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నా పరిస్థితుల్లో ఆరు గ్రామాల ప్రజలు కూడ ముందుకు



వచ్చి సమావేశం ఏర్పాటు చేసి, ఏకాభిప్రాయంతో రహదారి నిర్మాణ పనులు చేసుకుంటున్నామని వెల్లడించారు. ఆరు గ్రామాలలో నివసిస్తున్న 180 కుటుంబాలకు గాను 600కు పైబడి జనాభ కలిగి ఉన్నామని, అయినప్పటికీ నేటికి తమ గ్రామాలను అనుసంధానం చేస్తూ ప్రభుత్వాలు రహదారి నిర్మించకపోవడం బాధాకరమన్నారు. దీంతో ఆరు గ్రామాల ప్రజలు అందరూ ఐక్యమత్యంగా రోడ్డు నిర్మాణానికి ముందుకు వచ్చి రహదారి నిర్మాణం చేపడుతున్నమన్నారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వమైనా నిధులు కేటాయించి రహదారి నిర్మాణం చేపట్టి తమ కష్టాలు తీర్చలని ప్రభుత్వాన్ని వేడుకుంటున్నమన్నారు. ఈ కార్యక్రమంలో మండి రమేష్, సుబ్బారావు, కిల్లో కామేష్, రాజు, పాంగి చంద్రు, మండి బాలరాజు, కొర్ర సోమేష్, వంతాల లైకొన్ ఆయా గ్రామస్తులు పాల్గొన్నారు.

# డాగ్ స్వాడ్ బృందాలతో ఆకస్మిక తనిఖీలు





- రైల్వే స్టేషన్, బస్టాండులో డాగ్ స్వాడ్ బృందాలు ఆకస్మిక తనిఖీలు
- విజయనగరం జిల్లా ఎస్పీ వకుల్ జిందల్,

**విజయనగరం, క్రైమ్ బ్యూరో, పెన్ పవర్ నవంబర్ 23. :** జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ ఆదేశాలతో డిఎస్పీ ఆధ్వర్యంలో తనిఖీలు చేపట్టిన పోలీసు బృందాలువిజయనగరం పట్టణంలో గంజాయి, యితర మాదక ద్రవ్యాల నియంత్రణలో భాగంగా ఆకస్మికంగా డాగ్ స్వాడ్ బృందాలతో ఆకస్మిక తనిఖీలను నవంబరు 23 న చేపట్టి నట్లుగా జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ తెలిపారు. జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ ఆదేశాల తో విజయ నగరం డి ఎస్పీ ఎం.శ్రీనివాసరావు, వన్ టౌన్ ఇంచార్జ్ సిఐ ఎల్.అప్పల నాయుడు, వన్ టౌన్ ఎస్సై లు, సిబ్బంది పట్టణంలో ఆకస్మిక తనిఖీ లు చేపట్టారు. పట్టణంలో రద్దీగా ఉండే రైల్వే స్టేషన్, బస్టాండ్ ప్రాంతాలను, షాపులను పోలీ సు బృందాలు, పోలీసు జాగిలాలు తనిఖీ చేశా యి. గంజాయి అక్రమ రవాణాను మరింత కట్టుదిట్టంగా నియంత్రించుటలో భాగంగా ఈ బృందాలు ఆకస్మిక తనిఖీలు ఏకకాలంలో చేపట్టాయని జిల్లా ఎస్పీ తెలిపారు. సెక్యూరిటీ ఆర్ఐ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో స్నిఫర్ డాగ్స్ ప్రయాణికుల బ్యాగులు, మూటలను, అనుమానస్పద పార్సెల్స్ వాసన చూసి, వాటిని తనిఖీ చేశాయి.రైల్వే స్టేషన్ ప్లాట్ ఫాం పై ప్రయాణికుల బ్యాగులు, మూటలను, షాపు లను తనిఖీ చేసి, వాటిలో గంజాయి, ఇతర మాదక ద్రవ్యాలు ఏమైనా ఉన్నాయా? అన్న విషయాన్ని నిర్ధారించుకొని, వాటిని తిరిగి అప్పగించారు. రైల్వే స్టేషన్ పై ఉన్న అన్ని ప్లాట్ ఫామ్స్ ను, పార్శిల్ ఆఫీసు వద్ద ఉన్న పార్శిల్స్ ను డాగ్ స్వాడ్ బృందాలు, పోలీసు బృందా లు తనిఖీ చేశాయి.అదే విధంగా ఆర్టీసీ కాంప్లెక్స్ ప్రాంతంలో బస్సుల గురించి వేచి ఉన్న ప్రయాణి కుల బ్యాగులు, మూటలు, యితర వస్తువు లను, షాపులను పోలీసు బృందాలు, జాగిలా లు తనిఖీ చేశాయి.



అనంతరం, ఆర్టీసీ కాంప్లెక్స్ పరిధిలోని పార్శిల్ ఆఫీసు వద్ద బయట ఉన్న మూటలను, పార్సిల్స్ ను డాగ్ స్వాడ్ బృందా లు తనిఖీ చేసాయి.గంజాయి, యితర మాదక ద్రవ్యాల అక్రమ రవాణా నియంత్రణలో భాగం గా జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ఆకస్మిక తనిఖీలు చేపట్టామని విజయ నగరం డిఎస్పీ ఎం.శ్రీనివాసరావు తెలిపారు. ఈ ఆకస్మిక తనిఖీల్లో విజయనగరం వన్ టౌన్ ఇన్చార్జి సిఐ ఎల్.అప్పల నాయుడు, ఎస్సై లు నరేష్, అశోక్ కుమార్, ఇతర పోలీసు అధికా రులు, సిబ్బంది పాల్గొన్నారు.

# శ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామిని దర్శించుకున్న..

- పశ్చిమ ఎమ్మెల్యే గణబాబు దంపతులు
- పూర్ణకుంభంతో ఆహ్వానం పలికిన దేవస్థానం పండితులు

**సింహాచలం, పెన్ పవర్, నవంబర్ 23 :** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్ గా బాధ్యతలు స్వీకరించిన విశాఖ జిల్లా పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే పెతకం శెట్టి గణబాబు దంపతులు శనివారం శ్రీ వరాహలక్ష్మీ నరసింహస్వామిని దర్శించుకున్నారు. వీరికి ఆలయ ఈవో త్రినాధరావు, దేవాలయ అర్చకులు కలసి ఎమ్మెల్యే గణబాబుకు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ముందుగా కప్పస్తంభం ఆలింగనము, తదుపరి స్వామివారి దర్శనము, వేద పండితులచే వేద ఆశీర్వచనము అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే దంపతులు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అంతరాలయంలో ఎమ్మెల్యే పేరున అర్చకులు అష్టోత్తర శతనామార్చన చేశారు. గోదాదేవి సన్నిధిలో మంగళ హారతులు ఇచ్చారు. బేడ మండపంలో ఆసీనులైన ఎమ్మెల్యే దంపతులను వేద పండితులు అర్చకులు ఆశీర్వచనం చేశారు. స్వామివారి శేష వస్త్రాలు, ప్రసాదాలను ఈవో వి. త్రినాధరావు దంపతులకు అందజేశారు.











# మిషన్ మోడ్‌లో జనన ధృవీకరణ పత్రాలు జారీ చేయండి

## జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్



**స్టాఫ్ రిపోర్టర్,పాడేరు,గూడెం కొత్తవీధి,పెన్ పవర్,నవంబర్ 23:**జనన ధృవీకరణ పత్రాలను మిషన్ మోడ్ లో జారీ చేయాలని జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్ ఆదేశిస్తూ ఉత్తర్వులు జారీ చేసారు.ఒక సంవత్సరం దాటిన పిల్లలకు జనన ధృవీకరణ పత్రాల కోసం అందిన దరఖాస్తులు ఆధార్ కారణంగా గ్రామ సచివాలయాల్లో తిరస్కరిస్తున్న విషయం జిల్లా యంత్రాంగం దృష్టికి వచ్చిన నేపథ్యంలో కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేసారు.ఒక సంవత్సరం వయస్సు దాటిన పిల్లలకు జనన ధృవీకరణ పత్రాలు, మరణించిన వ్యక్తులకు మరణ ధృవీకరణ పత్రాల జారీకి సంబంధిత మండల అధికారులు వెంటనే ఆధార్ ఎన్‌రోల్‌మెంట్ అయ్యేలా చూడాలన్నారు.లబ్ధిదారుల సమ్మతితో తహశీల్దార్లు,సబ్ కలెక్టర్లు వీటిని ఆమోదించాలని స్పష్టం చేసారు.సంబంధిత పంచాయితీ కార్యదర్శులు, డిజిటల్ సహాయకులు మిషన్ మోడ్‌లో 10 రోజుల్లో సంబంధిత కసరత్తు పూర్తి చేయాలని, అదే దరఖాస్తులను తహశీల్దార్లు మూడు రోజుల్లోగా సబ్ కలెక్టర్లకు సమర్పించాలని, సబ్ కలేక్తరాలు వాటిపై తగు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. దరఖాస్తులు వచ్చినప్పుడల్లా ఈ అనుమతులను 3 రోజుల్లో పూర్తి చేయాలని కలెక్టర్ స్పష్టం చేసారు.ఈ విషయంలో తేడాలుంటే తీవ్రంగా పరిగణించడం జరుగుతుందని కలెక్టర్ హెచ్చరించారు.22 మండలాల ఫరిధిలో సర్వే ప్రకారం 16,047 లేట్ బర్త్ సర్టిఫికెట్లు అవసరమున్నట్లు గుర్తించడం జరిగిందని, మండలాల వారిగా జాబితా పంపించడం జరిగిందని వాటిపై ఎంపీడీఓ,తహశీల్దార్ వెంటనే చర్యలు తీసుకుని పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు.

# అత్యంత వైభవంగా స్వామివారి స్వర్ణ పుష్పార్చన







**సింహాచలం, పెన్ పవర్, నవంబరు 23 :** శ్రీ వరాహలక్ష్మీనృసింహస్వామివారి దేవస్థానం సింహాచలం గురువారం ఆలయ వైదిక సిబ్బంది ఆలయ సహాయ కార్యనిర్వహణాధికారి ఆధ్వర్యంలో శాస్త్రోక్తముగా శ్రీ స్వామివారికి 108 బంగారు సంపెంగలతో అత్యంత వైభవంగా స్వర్ణపుష్పార్చన, జరిపించినట్లు తెలియజేశారు. గురువారం ఉదయం స్వామివారికి స్వర్ణపుష్పార్చనలో భక్తులు హాజరై స్వర్ణపుష్పార్చణ అత్యంత వైభవంగా, సింహాచల పుణ్య క్షేత్రములో దేవస్థాన వేదపండితుల వేదమంత్రాల, నాదస్వర మంగళ వాయిద్యాలతో శాస్త్రోక్తంగా స్వర్ణ పుష్పార్చన వైభవంగా నిర్వహించారు. అర్చకులు వేకువ జామున స్వామిని సుప్రభాత సేవతో మేల్కొలిపి ప్రాతఃకాల పూజలు సాంప్రదాయ బద్ధంగా నిర్వహించారు. శ్రీ దేవి, భూదేవి సమేత శ్రీ గోవిందరాజు స్వామివారిని సర్వాంగ సుందరంగా అలంకరించి ఆలయ కల్యాణ మండపములో వేదికపై అధీష్టింప జేసి వేద మంత్రాలు నాధ స్వర మంగళ వాయిద్యాల నడుమ శ్రీ స్వామి వారి స్వర్ణపుష్పార్చన, సేవ వైభవంగా నిర్వహించారు. ప్రత్యక్షంగా భక్తులు శ్రీ స్వామివారి ఆర్జిత సేవలలో పాల్గొని తరించారు.


# విద్యుత్ వినియోగదారులకు కరెంట్ షాక్





- చోద్యం చూస్తున్న విద్యుత్ రెవిన్యూ అధికారులు
- బిల్ కలెక్టర్ నిర్వాకం
- విద్యుత్ వినియోగదారుల్లో ఆందోళన

**కూనవరం,పెన్ పవర్, నవంబర్ 23.**విద్యుత్ వినియోగదారులకు,విద్యుత్ బిల్లులు వసూలు చేసే బిల్ కలెక్టర్ చేతివాటంతో వినియోగదారులకు కరెంట్ షాక్.వివరాల్లోకి వెళితే కూనవరం మండలంలో విద్యుత్ వినియోగదారులు డిపార్ట్మెంట్ కు చెందిన భరత్ అనే వ్యక్తిని విద్యుత్ శాఖ అధికారులు నియమించారు. కూనవరం మండల పరిధిలో ఉన్న హౌస్ హోల్డర్స్ వద్ద నుంచి బిల్లులు వసూలు చేసి డిపార్ట్మెంట్ అకౌంట్ అధికారులకు అందజేయాల్సి ఉంటుంది.అయితే విద్యుత్ బిల్లులు వసూలు చేసే అధికారికి సెప్టెంబర్,అక్టోబర్, రెండు నెలల బిల్లులు కట్టిన నవంబరు లో రెండు నెలల కలిపి బిల్లు రావడంతో వినియోగదారులు విద్యుత్ అధికారుల వద్దకు వెళ్లి పలుమార్లు చెప్పినా పట్టించుకోవడంలేదని మండలంలోని విద్యుత్ బాధితులు ఆవేదన వ్యక్తపరుస్తున్నారు.కూనవరం మండలంలో సుమారు 18 లక్షలు వరకు వసూలు చేసినట్లుగా తెలుస్తుంది.గతంలో విద్యుత్ బిల్ వసూలు చేసిన అధికారి వినియోగదారులను మోసం చేసినట్లు పలు ఆరోపణలు కూడా ఉన్నాయి.ఏజెన్సీ ప్రాంతం కావడంతో విద్యుత్ బిల్లుల వసువులకు మాత్రం ఉద్యోగులను నియమిస్తారు.గతంలో కూనవరం సెక్షన్ లో విద్యుత్ బిల్లులు వసూలు చేసిన ప్రైవేట్ వ్యక్తి చేతిలో మోసపోయిన దాఖలాలు ఉన్నాయని బాధితులు తెలిపారు.కొద్దిరోజుల క్రితం డిపార్ట్మెంట్ కి చెందిన భరత్ అనే ఉద్యోగిని బిల్లుల వసూల కోసం నియమించారు.ఇదే అదునుగా భావించి అతను రెండు,మూడు నెలల బిల్లులు వసూలు చేసి విద్యుత్ అకౌంట్ అధికారులకు వసూలు చేసిన డబ్బును జమ చేయలేదని,విద్యుత్ రెవెన్యూ అకౌంట్ కార్యాలయం వద్ద ఆరా తీసి తెలుసుకున్నారు.విద్యుత్ శాఖ అధికారుల నిర్వాకానికి వినియోగదారులు తీవ్ర స్థాయిలో నిరసన తెలుపుతున్నారు.బిల్ కలెక్టర్ నిర్వాకంతో విద్యుత్ శాఖ అధికారులు కూడా చిక్కుల్లో పడాల్సి వచ్చింది.విద్యుత్ రెవెన్యూ అధికారులు గత రెండు రోజుల నుండి కూనవరం,కాచవరం ఫీడర్ లలో అధికారులు బాధితుల వద్ద నుండి జమ చేసిన బిల్లులను తీసుకొని పరిశీలిస్తున్నారు.విద్యుత్ రెవెన్యూ అధికారులైన జేఏవో ప్రసాద్,యుడిసి రాజశేఖర్ లను పెన్ పవర్ వివరణ కోరగా జరిగిన సంఘటన వాస్తవమేనని,బాధితుని వద్ద నుండి రికవరీ చేసి బాధితులకు న్యాయం చేస్తామని అన్నారు.



# 400 లీటర్ల బెల్లం ఊట ధ్వంసం





**జీలుగుమిల్లి, పెన్ పవర్, నవంబర్ 23:**నాటు సారా తయారీ కొరకు ఉపయోగించే 400 లీటర్ల బెల్లం ఉటాను ధ్వంసం చేసినట్లు జంగారెడ్డిగూడెం ఎక్సైజ్ సీఐ కె శ్రీను బాబు తెలిపారు. శనివారం కామయ్యపాలెం శివారు అటవీ ప్రాంతంలో ఈ బెల్లం ఉటాను గుర్తించి ధ్వంసం చేశారు. అదేవిధంగా ఇదే గ్రామంలో మత్తు పదార్థాల నిరోధంపై కూడా అవగాహన సదస్సు నిర్వహించారు. మత్తు పదార్థా లపై యువత దూరంగా ఉండాలని అన్నారు. మత్తు పదార్థాల వాడకం వలన జీవితాలు నాశనం అవుతాయని సూచించారు. నాటు సారా త్రాగితే అనారోగ్యాలు పాలు అవుతారని అన్నారు. గ్రామాలలో నాటు సారా, మద్యం విక్రయాలు ఉన్నట్లయితే మాకు సమాచారం ఇవ్వాలని సూచించారు. సమాచారం ఇచ్చిన వారు పేర్లను గోప్యంగా ఉంచుతామని అన్నారు ఈ కార్యక్రమంలో ఎన్ఫోర్స్మెంటు ఇన్స్పెక్టర్ పణి కుమార్, ఈఎస్ స్క్వాడ్ ఎస్ఐ ఎండి ఆరిఫ్ , జంగారెడ్డిగూడెం ఎక్సైజ్ ఎస్సై లు, ఎస్ ఎన్ఎస్ సుబ్రమణ్యం, జి వెంకటలక్ష్మి మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# సహకార వ్యవస్థను బలోపేతం చేయాలి.




**ఆలమూరు, పెన్ పవర్, నవంబర్ 23:**
సహకార వ్యవస్థను బలోపేతం చేయడానికి ప్రతి ఒక్కరు కృషిచేయాలని చైర్పర్సన్ గండి పద్మ అన్నారు. ఆమె అధ్యక్షతన శనివారం స్థానిక సమత మహిళ పరస్పర సహాయక సహకార పొదుపు సంఘం లిమిటెడ్ ఆలమూరు నందు సీఈవో దాసు ఆధ్వర్యంలో సహకార వ్యవస్థ పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎన్టీఆర్ ప్రభుత్వంలో సహకార వ్యవస్థ బలోపేతమైందన్నారు.సహకార వ్యవస్థ అభివృద్ధి కోసం పనిచేస్తే సమాజంలో అభివృద్ధి చెందుతామన్నారు.పొదుపు చేసుకున్న సొమ్ము భవిష్యత్తు అవసరాల కోసం ఉపయోగపడుతుందన్నారు. సభ్యులకు సులభంగా రుణాలు అందిస్తున్నాం కాబట్టి వాటిని సద్వినియోగించుకోవాలన్నారు. రుణాలు తిరిగి సక్రమంగా చెల్లించడం ద్వారా సంస్థ అభివృద్ధి పథంలో నడుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సమత మేనేజర్ ఎం రాము,ఆర్గనైజర్ బి ఆర్ సహవాసరావు, కే వరలక్ష్మి,ఎస్ వరలక్ష్మి, ఎస్ సురేష్, కే రత్నం, బి నాగమణి,ఆనంద్,వివిధ గ్రామాల నుండి మహిళలు పాల్గొన్నారు.

# పుట్టిన ప్రతి ఆడ దూడకు వ్యాక్సిన్



**ఆలమూరు, పెన్ పవర్, నవంబర్ 23:**4 నుండి 8 సంవత్సరాల వయసులో గల పుట్టిన ప్రతి చిన్న ఆడ దూడకు బ్రూసెల్లోసిస్ వ్యాధి నిరోధిక టీకా మందు వేయించినట్లయితే బ్రూసెల్లోసిస్ వ్యాధిని అరికట్టవచ్చని పశుసంవర్ధక శాఖ ఏడి ఎల్ అనిత అన్నారు. శనివారం ఆమె ఆధ్వర్యంలో మండలంలోని పలు గ్రామాలలో రైతుల సమక్షంలో గేదె,ఆవు ఆడ దూడలకు బ్రూసెల్లోసిస్ వ్యాధి నిరోధక టీకాలను పశు సంవర్ధక శాఖ డాక్టర్లు అందించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 4 నుండి 8 నెలల వయసున్న ఆవు,గేద జాతి ఆడ దూడలకు టీకా వేయడం ద్వారా జీవితకాలం బ్రూసెల్లోసిస్ వ్యాధి రాకుండా కాపాడుకోవచ్చు అన్నారు.టీకాలు వైద్యశాలకు చేరువ కావడంతో వైద్య సిబ్బంది వ్యాక్సినేషన్ కు సర్వం సిద్ధం చేశారన్నారు. ఇప్పటికే మండలంలోని పశువైద్యశాలలలో 540 టీకాలు అందుబాటులో ఉన్నాయన్నారు.కావున ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.

# ప్రజాధనంతో జగన్ జల్సాలు - విలాసాలు

- రాజమండ్రి సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్



**రాజమహేంద్రవరం, పెన్ పవర్, నవంబర్ 23 :** వైసీపీ పాలనలో జగన్ విలాసాలకు రూ.5,701 కోట్ల ప్రజాధనంతో జగన్ జల్సా పథకాన్ని అమలు చేశారని రాజమండ్రి సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) విమర్శించారు. ది రాజమండ్రి ప్రెస్ క్లబ్ లో శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ప్రజాధనాన్ని జగన్ ఏం విధంగా దుర్వినియోగం చేశారో వివరించారు. జగన్ తాడేపల్లి ప్యాలెస్ లో కూర్చొని జగన్ రూ. 5,701 కోట్లతో జల్సాలు చేశారని,కేవలంఎగ్ పఫ్ లు తినడానికి రూ.3.62 కోట్లు ఖర్చు పెట్టారని ఎద్దేవా చేశారు. ప్యాలస్ లోపెన్నులు, పేపర్లు కోసం రూ.3.84 కోట్లు, తాడేపల్లి ప్యాలెస్ ఐరన్ ఫెన్సింగ్ కోసం రూ.12.85 కోట్లు, సచివాలయాలకు రంగులువేసి తొలగించేందుకు రూ.3 వేల కోట్లు, సర్వేరాళ్ళ మీద జగన్ ఫోటోలు కోసం రూ.700 కోట్లు, ప్రకటనల పేరుతో సాక్షికి దోచి పెట్టింది రూ. 500 కోట్లు, పట్టాదారు పాస్ పుస్తకాలపై జగన్ ఫోటో కోసంరూ.13 కోట్లు, ప్యాలెస్ లో ప్రభుత్వ ఖర్చుల కోసం రూ. 15.25 కోట్లు, మద్యం షాపుల్లో ఎలుకలు పట్టేందుకు రూ.1.36 కోట్లు, ప్యాలెస్ వద్ద 986 మంది సెక్యూరిటీ కోసం రూ.1000 కోట్లు,ప్రహారికి రూ.10 కోట్లు, ప్యాలెస్ ముందు రోడ్డు నిర్మాణానికి రూ. 5 కోట్లు, జగన్ కుటుంబ వ్యక్తిగత టూర్ల కోసం రూ. 22.52 కోట్లు, ప్యాలెస్ లో తాత్కాలిక పనుల కోసం రూ. 22.50 కోట్లు దర్జాగా ఖర్చుచేసి దుబారా చేశారని వివరించారు. జగన్ నేరాల ఖ్యాతి దేశంలోని సి.బి.ఐ.ని దాటి ప్రపంచంలోని యు.ఎస్. కోర్టు ఆఫ్ జస్టిస్ కి వెళ్ళిందని ఎద్దేవా చేశారు. ప్రపంచ అవినీతి పోటీలు పెడితే జగన్ కు గోల్డ్ మెడల్ వస్తుందని విమర్శించారు. ఐదేళ్ళపాటు రాష్ట్రాన్ని ఇంత అవినీతి పరుడు పాలించాడని ప్రజలకు అర్ధమైందన్నారు. జగన్ బ్రాండ్ అవినీతి అన్నారు. అదాని స్కాంలో జగన్ పాత్ర ఉందాలేదా చెప్పాలని ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ డిమాండ్ చేశారు. ఆయన సొంత చెల్లి షర్మిల చెప్పినట్లు అసెంబ్లీకి రాకపోతే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ప్రజలకు ముఖం చూపలేక జగన్ బెంగుళూరు పారిపోయారని విమర్శించారు. జగన్ అసెంబ్లీకి ఎందుకు రావడంలేదోవైసీపీ నాయకులు ఆయననే అడగాలని సూచించారు. రానున్న ఐదేళ్లలో రాష్ట్రం ఊహించని రీతిలో అభివృద్ధి చెందుతుందన్నారు. డీఎస్సీ,ఇతర ఉద్యోగాల కల్పన కు ప్రభుత్వం కృషి చేస్తున్నట్లు తెలిపారు. రానున్న పుష్కరాల సమయానికి రాజమండ్రిలో శాంతి భద్రతలు రావాలని, బ్లేడ్ బ్యాచ్ గంజాయి బ్యాచ్ లు లేకుండా ప్రశాంతంగా ఉండేలా చర్యలు చేపడతామని ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ చెప్పారు. రాజమండ్రి ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బంది నిర్లక్ష్యం, భాస్కర్ నగర్ భూ ఆక్రమణలు గురించి అసెంబ్లీ లో మాట్లాడినట్లు చెప్పారు. భూ ఆక్రమణలపై విచారణ జరుగుతుందని మంత్రి అనగాని సత్యకుమార్ చెప్పారని, పేపర్ మిల్లు కార్మికులకు న్యాయం చేయాలని సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లామన్నారు. కూటమి ప్రభుత్వంలో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని తెలిపారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్టు రద్దు చేశామని,ల్యాండ్ గ్రాబింగ్ నిషేధ చట్టం-2024 తీసుకు వచ్చామని , ఎవరైనా భూములను ఆక్రమిస్తే ఆరు నెలల్లో చట్టపరమైన చర్యలు ఉంటాయని ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ చెప్పారు. అసెంబ్లీ సమావేశాలు బాగా జరిగాయని, మంత్రులు బాధ్యతగా సమాధానాలు చెప్పారని పేర్కొన్నారు. మీడియా సమావేశంలో టీడీపీ నాయకులు వర్రే శ్రీనివాస్, నక్కా చిట్టిబాబు, మజ్జి రాంబాబు, బుడ్డిగ రాధా, నల్లం శ్రీను, కొయ్యల రమణ, ద్వారా పార్వతి సుందరి, యిన్నమూరి రాంబాబు, కంటిపూడి శ్రీనివాస్, బుడ్డిగ రవి, కడలి రామకృష్ణ, పోలాకి పరమేష్ పాల్గొన్నారు.

## ఇసుక ట్రాక్టర్ల జోరు.. పై తీవ్ర ఇబ్బందులకు గురవుతున్న వాహనదారులు



**సీతానగరం, పెన్ పవర్, నవంబర్ 23:** సీతానగరం మండలంలో ట్రాక్టర్ల స్పీడ్ కు హద్దు అదుపు లేకుండా పోయిందని ప్రజలు బాహాటంగా విమర్శిస్తున్నారు. ఇసుక లోడుతో ట్రాక్టర్లు అతి వేగంతో వెళుతూ ఇతర వాహన చోదకులు వెళ్లేందుకు కనీసం మార్గాన్ని వదలక పోవటం వెనుక నుండి వాహనాల హారన్లు మ్రోగిస్తున్నప్పటికీ ట్రాక్టర్ డ్రైవర్లు అధిక శబ్దంతో సినిమా పాటలు మ్రోగిస్తూ కనీసం వాహనాలను పట్టించుకోకపోవడం పలు విమర్శలకు తావిస్తోంది.

మండలంలోని వంగలపూడి ఇసుక రీచ్ నుంచి ఇసుకను ట్రాక్టర్ల పై వివిధ ప్రాంతాలకు నియోజకవర్గ పరిధిలో తరలిస్తున్నారు. వెనుక వస్తున్న వాహన దారులకళ్ళల్లో ఇసుక పడకుండా ఇసుకపై పట్టాలు

కప్పాల్సినడ్రైవర్లు ఒకరు కూడా అలా చేయడం లేదు ట్రాక్టర్ డ్రైవర్లు తాము ట్రాక్టర్ను నడుపుతున్నామన్న జ్ఞానాన్ని మరిచి తామేదో ఆకాశంలో విమానం నడుపుతున్నామన్న ఆలోచనతో ఉంటూ ట్రాక్టర్కు వెనుక ముందు ఏమొస్తున్నాయో కూడా చూడకుండా డ్రైవర్లు వారి ఇష్టానుసారంగా ట్రాక్టర్లను నడుపుతూ ప్రధాన వాహన చోదకుల ప్రాణాలతో నిత్యం చలగాటం ఆడుతున్నారంటే అతిశయోక్తి ఏమాత్రం లేదు. కనీసం ట్రాక్టర్ డ్రైవర్లకు లైసెన్స్ కూడా లేకపోవడం ట్రక్కు సైతం రిజిస్ట్రేషన్ ఉండకపోవటం ఉన్నారంటే ఆశ్చర్య పోవాల్సిన పనిలేదు. పాటలతో డ్రైవర్లు ట్రాక్టర్ నడుపుతూ పరవశించి కోతుండటం కూడా దర్శనమిస్తోంది. పట్టించుకోవలసిన పోలీస్ అధికారులు రెవెన్యూ శాఖ అధికారులు నేటి వరకు ఎలాంటి ట్రాక్టర్ల పై ఒక కేసు కూడా నమోదు చేసిన పాపాన పోలేదని ప్రజలు విమర్శిస్తున్నారు, నిత్యం రద్దీతో ఉండే సీతానగరం మండల ప్రధాన రహదారిలో స్పీడ్ కు ప్రజలు వాహనచోదకులు బెంబేలెత్తుతున్న మాట యదార్థ మంటున్నారు. ఈ విధంగా నియోజకవర్గంలోని

ట్రాక్టర్ల డ్రైవర్లు వ్యవహరిస్తుంటే పట్టించుకోవాల్సిన అధికారులు పట్టించుకోకపోవడం పట్ల ప్రజలు తమ అసహనాన్ని చేతకాని తనాన్ని వారికి వారే వ్యక్తం చేసుకుంటున్నారని ప్రజా సంఘాలు ఆరోపిస్తున్నాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు

నిబంధనల మేరకు పనిచేసి ట్రాక్టర్ స్పీడుకు అరి కడతారని మండల ప్రజలు ఆశతో ఎదురుచూస్తున్నారు,

## కాసులు కురిపిస్తున్న కలప దందా దళారులపై చర్యలు ఏవి..?






**సీతానగరం, పెన్ పవర్, నవంబర్ 23:** అధికారుల అలసత్వం దళారులకు వరంగా మారింది. అల్లూరి సీతారామరాజు జిల్లా దేవీపట్నం మండలం నుంచి సీతానగరం మండలం వైపుకు కలప రవాణా కొనసాగుతుంది. టన్నుల కొద్ది కలప ఇటుక బట్టీలకు తరలిపోతుంది. అక్రమార్కులు వాల్టాచట్టానికి తూట్లు పొడిచి రోడ్ల వెంబడి వేపుగా పెరిగిన చెట్లను నరికి వేయించి సొమ్ము చేసుకుంటున్నారు, రాత్రి పగలు తేడా లేకుండా చెట్లను నరికి ఏమాత్రం భయం లేకుండా ట్రాక్టర్లు బొలెరో వాహనాలు లారీల్లో తరలిస్తున్న సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వాల్టా చట్టానికి తూట్లు పొడిచి కలపను తరలిస్తున్నారంటే అధికారులు ఏ మేరకు వ్యాపారలతో లాలూజీ పడ్డారో అర్థం చేసుకోవచ్చని ప్రజల నుండి గుసగుసలు వినిపిస్తున్నాయి,

## మణికంఠ లకు నగదు అందుజేత



**టీ నర్సాపురం,కామవరపుకోట, పెన్ పవర్, నవంబర్ 23:**

స్థానిక వీరభద్ర స్వామి ఆలయంలో నిర్వహిస్తున్న భిక్షా కార్యక్రమాల్లో ద్వారకాతిరుమల విరజా సిరామిక్స్ అండ్ టైల్స్ కంపెనీ వారు మణికంఠ కుచ్చుమాతలకు దారి ఖర్చుల నిమిత్తం నగదును అందజేశారు. స్థానికంగా ఉన్న పీఠాలలోని 18 మంది మణికంఠ లకు 500 రూపాయలు చొప్పున టైల్స్ కంపెనీ యాజమాన్యం తరఫునుంచి రఘుపతి రెడ్డి నగదును అందజేశారు. ఈ కార్యక్రమంలో అన్నదాన కమిటీ ఫ్రెండ్ సర్కిల్ సభ్యులు కడిపి పాపారావు, వీరమల్ల మధు, నందూరి భాను, కానూరు సతీష్, గురుస్వాములు చుక్కుళ్ళ రమేష్, మున్నంగి శ్రీనివాస్, నూతి పవన్, త్రిమూర్తులు, తదితరులు పాల్గొన్నారు.

## ఓటు హక్కు తప్పనిసరి



**ఆలమూరు, పెన్ పవర్, నవంబర్ 23:** ఓటు హక్కు తప్పనిసరని, 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటు హక్కు కలిగి ఉండాలని తాసిల్దార్ కె జే ప్రకాష్ బాబు అన్నారు.ఆయన శనివారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ఓటు హక్కు ప్రాథమిక హక్కుని ఓటు వేయడం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు.మండలంలోని 18 గ్రామాల్లో స్థానిక బూత్ సెంటర్లలో బూతు లెవల్ ఆఫీసర్ల ఆధ్వర్యంలో ఓటు నమోదు కార్యక్రమాన్ని చేపట్టారన్నారు. 2025 జనవరి నాటికి 18 సంవత్సరాల నుండి ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## దళితుల స్మశాన వాటిక ఆక్రమణ



**రాజమహేంద్రవరం రూరల్, పెన్ పవర్, నవంబర్ 23:** దళితుల స్మశాన వాటికను ఆక్రమణకు గురిచేసి లే అవుట్ వేస్తున్న సంఘటన రాజమండ్రి రూరల్ బొమ్మూరు పరిధిలో చోటు చేసుకుంటుంది. ఎస్సీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి కావూరి వరలక్ష్మి, వాయిస్ ఆఫ్ పీపుల్స్ సంస్థ నాయకులు రామవరపు చంటి రాజు మాట్లాడుతూ పాత బొమ్మూరు ప్రాంతంలో దళితులకు చెందిన స్థలంలో బొమ్మూరు ప్రాంతానికి చెందిన కంటిపూడి బాబి, నవీన్ చౌదరి అనే వ్యక్తులు నిబంధనలకు విరుద్ధంగా లేఅవుట్ వేశారని ఆరోపించారు. దీనిపై స్థానిక దళితులు అభ్యంతరం వ్యక్తం చేసినప్పటికీ పంచాయతీ అధికారుల అండదండలతో స్మశాన వాటికను ఆనుకుని ఉన్న 20 అడుగులు రోడ్డును ఆక్రమించారని పేర్కొన్నారు. ఆక్రమణలో భాగంగా రెండు టేకు చెట్లను అనుమతులు లేకుండా నరికి వేశారన్నారు. సంబంధిత సమాచారం పంచాయతీ సెక్రటరీ కాశీ విశ్వనాథ్, విఆర్వో విజయదుర్గ దృష్టికి తీసుకెళ్ళి ఫిర్యాదు చేసామన్నారు. పలు గ్రామాలకు రహదారిగా ఉన్న ఆ రోడ్డు మార్గం ఆక్రమణ చేస్తున్నప్పటికీ పంచాయతీ అధికారులు చర్యలు చేపట్టడం లేదన్నారు. ఈ విషయం కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తామన్నారు. దీనిపై చర్యలు తీసుకోకపోతే భవిష్యత్తులో ఆమరణ నిరాహారదీక్ష చేస్తామని హెచ్చరించారు. భూమిని ఆక్రమించిన సంఘటనపై కలెక్టర్ విచారణ జరిపి చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఆందోళన కార్యక్రమంలో యార్లగడ్డ సునీల్, పలివేల పృథ్వీరాజ్,అనంతరపు గోపి, పలివెల పండు, సందీప్, మహేష్, శ్రీను, రోషన్, రాజీవ్ కుమార్, మోర్త రాజకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మెప్మా అర్బన్ మార్కెట్ ప్రారంబించిన చైర్మన్ ప్రవీణ్ కుమార్





**ముమ్మిడివరం పెన్ పవర్ నవంబర్ 22:** ముమ్మిడివరం నగర పంచాయతీ కార్యాలయం వద్ద నూతనంగా మెప్మా అర్బన్ మార్కెట్ ను ప్రారంభించిన చైర్మన్ కమిడి ప్రవీణ్ కుమార్. ఈ మార్కెట్లో వివిధ రకాల వస్తువులు, గృహ సామాగ్రి,దుస్తులు అమ్మకానికి సిద్ధం చేశారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ పి. రవివర్మ,చెల్లి అశోక్, తాడి నరసింహారావు ,మెండి కమల,కాసి లాజర్ కౌన్సిలర్లు మరియు నగర పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు

## నీటి సంరక్షణ పనుల పరిశీలన






**సీతానగరం, పెన్ పవర్, నవంబర్ 23:** తూర్పుగోదావరి జిల్లా, జిల్లా నీటి యాజమాన్య సంస్థ పథకసంచాలకులు ఏ. నాగ మహేశ్వరరావు శనివారం నాడు సీతానగరం మండలంలో కాటవరం,బొబ్బిల్లంక గ్రామపంచాయితీ లలో పశువుల షెడ్లు మరియు అంగన్ వాడీ కేంద్రాలవద్ద రూఫ్ టాప్ వాటర్ హార్వెస్టింగ్ స్ట్రక్చర్ పనులను పరిశీలించారు, అంగన్వాడీ కేంద్రాలు సందర్శించారు . ఈ కార్యక్రమంలో ఏ.పీ.ఓ కె.నాగశేషవేణి, టీ.ఏ.లు చక్రవర్తి,వీరబాబు కాటవరం, బొబ్బిల్లంక ఫీల్డ్ అసిస్టెంట్లు ఏఫ్.ఏ తదితరులు హాజరయ్యారు,




On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh. Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh.
Editor: G.APPARAO, Mobile : 9059465965, RNI : APTEL/2014/58046, e-mail:penpower9@gmail.com